


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 107 | బుధవారం 16-04-2025 | పేజీలు : 12 | వెల-6




# మద్యం స్కామ్‌లో సాయిరెడ్డికి పిలుపు

**18న విచారణకు రావాలంటూ సిట్ నోటీసు**

**అయితే, 17న రాగలనన్న సాయిరెడ్డి.. సిట్ ఓకే**

**స్కాంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డేనని గతంలో సాయిరెడ్డి వ్యాఖ్య**



# ఫోర్జరీతో హాంఫట్

2లో

**దొంగ సంతకాలతో ప్రైవేటు స్థలానికి ఇంటి పట్టాలు**

**రూ.కోటి విలువైన భూమిని కాజేసేందుకు యత్నం**

**యజమాని ఫిర్యాదుతో అప్రమత్తమైన రెవెన్యూ**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన పెద్దారవీడు తహసీల్దార్**

మార్కాపురం ప్రాంతంలో భూమాఫియా కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పటివరకూ ప్రభుత్వ, అసైన్డ్ భూములు, వాగులు, వంకల ఆక్రమణలను తెగబడిన అక్రమార్కులు.. ఇప్పుడు రిజిస్టర్డ్ పట్టా భూములను కూడా వదలడం లేదు. చివరికి తహసీల్దార్, వీఆర్వోల సంతకాలను సైతం ఫోర్జరీ చేసి పట్టా భూములకు నివేశన స్థల ధ్రువీకరణ పత్రాలు స ృష్టించారు. వాటిని పల్నాడు జిల్లా వినుకొండలో రిజిస్ట్రేషన్ కూడా



# 'మన చంద్రన్న- అభివృద్ధి -సంక్షేమ విజనరీ'

**పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు**

**సచివాలయంలో పుస్తకావిష్కరణ**

**పాకెట్ సైజు పుస్తకాన్ని రూపొందించిన టీడీ జనార్దన్**

**చంద్రబాబు జీవిత విశేషాలతో పుస్తకం**

మన చంద్రన్న-అభివ ృద్ధి-సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్దన్ రూపొందించిన ఈ పుస్తకాన్ని మంగళవారం నాడు సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. చంద్రబాబు బాల్యం, విద్యాభ్యాసం, యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా పోషించిన పాత్ర, రాజకీయ అరంగ్రేటం వంటి అంశాలు చిత్రాలతో కూడిన పుస్తకాన్ని రూపొందించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. మొదట ి సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో పోషించిన పాత్రను గురించి పొందుపరిచారు. అలిపిరిలో బాంబు ఘటన, వస్తున్నా మీకోసం పాదయాత్ర, ప్రజా పోరాటాలను గురించి వివరించారు.



# పార్టీ లైన్ దాటొద్దు

**మంత్రివర్గ విస్తరణపై నిర్ణయాన్ని అధిషా'నం ఫ్రీజ్ చేసేసింది**

**ఇక దీనిపై ఎవరు ఏమి మాట్లాడినా ఉపయోగం ఉండబోదు**

**ఏదైనా చెప్పుకోవాలంటే అధిషా'నం వద్దకు వెళ్లి చెప్పుకోండి**

**మే 1 నుంచి 15 రోజులపాటు ఎమ్మెల్యేలతో ముఖాముఖి**

**మళ్లీ గెలిచేందుకు ఏం చేయాలో నివేదికలు సిద్ధం చేసుకోండి**

2లో

"మంత్రివర్గ విస్తరణపై నిర?యాన్ని అధిషా'నం ఫ్రీజ్ చేసేసింది. ఇక, దీనిపై ఎవరు ఏమి మాట్లాడినా ఉపయోగం ఉండబోదు. ఏదైనా చెప్పుకోవాలంటే అధిషా'నం దగ్గరకు వెళ్లి చెప్పుకోండి. అంతే తప్ప.. పార్టీ లైన్ దాటి ఎవరూ మాట్లాడవద్దు" అని కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. పార్టీ లైన్ దాటకుండా ఓపిగ్గా ఉంటే.. సమీకరణాలు కలిసొచ్చి అవకాశాలు వాటంతట అవే వస్తాయని చెప్పారు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ మేరకు ఆయన స్పష్టత ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలోని నోవాటెల్ హోటల్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఎక్కడికి వెళితే అక్కడ కాబోయే మంత్రి ఎవరన్నది ప్రకటించి



# పాలసీతో ప్రాణం

**నూతన మైనింగ్ విధానంతో గ్రానైట్ పరిశ్రమకు పునరుజ్జీవం**

**50శాతం అదనంగా వసూలు చేస్తున్న కన్సిడరేషన్ అమౌంట్ రద్దు**

**రెన్యువల్స్ ప్రీమియం సగానికి తగ్గింపు**

**నూతన లీజుల కాలపరిమితి పెంపు, ఆక్షన్ విధానానికి స్వస్తి**

**పాతకేసుల పరిష్కారానికి ఓటీఎస్.. జరిమానాలు భారీగా తగ్గింపు**

**కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా రాయల్టీ వసూలు**

**నూతన పాలసీకి కేబినెట్ ఆమోదం**

**హర్షం వ్యక్తంచేసిన పరిశ్రమ వర్గాలు**

-మిగతా2లో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించిన నూతన పాలసీతో కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రానైట్ పరిశ్రమకు ప్రాణం పోసినట్లైంది. అందులో ఊరటనిచ్చే అంశాలే ఎక్కువగా ఉన్నాయి. అదేవిధంగా కాసిన్ని చేదు గుళికలు సైతం చోటుచేసుకున్నాయి. మొత్తం మీద గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానం వలన అనేక పరిశ్రమలు మూతపడగా, ప్రస్తుత సర్కారు నూతన పాలసీ ఊరటనిచ్చింది. ఉద్యోగ అవకాశాలను పెంపొందించడమే కాక ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించేలా, ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరే విధంగా ఉంది.

# పాలసీతో ప్రాణం

**మైనింగ్ పాలసీలో ప్రధానాంశాలు ఇవీ..** 2021లో కొవిడ్ అనంతరం గ్రానైట్ ఖనిజంపై అప్పటికే పెంచిన రాయల్టీకి అదనంగా 50శాతం కన్సిడరేషన్ అమౌంట్‌ను వసూలు చేయాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం నిర?యించింది. దీంతో కొవిడ్ వలన కుప్పకూలిపోయిన పరిశ్రమకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు అయింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దాన్ని పూర్తిగా రద్దుచేసింది. – సీనరేజీ ఫీజును సవరిస్తూ భారం లేకుండా రూపొందించారు. టన్నేజీ ఆధారిత ఒకే విధమైన సీనరేజీ ఫీజు ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో చైనాకు ఎగుమతులు చేసే గెలాక్సీ బ్లాకులను టన్నేజీ ఆధారంగా కొనుగోలుకు బయ్యర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకూ క్యూబిక్ మీటర్లలో జరుగుతుండటం ఎగుమతులకు ఇబ్బందిగా మారింది. ఇప్పుడు టన్నేజీ విధానం వలన ఎగుమతుల ప్రక్రియ సులభతరం అవుతుంది. – గత వైసీపీ ప్రభుత్వం మైనింగ్ లీజుల మంజూరు ప్రక్రియను మార్చివేసింది. అప్పటివరకు అమలులో ఉన్న ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానాన్ని రద్దుచేసి వేలం ద్వారా లీజుల మంజూరును 2022లో ప్రవేశపెట్టింది. తమకు అనుకూలంగా ఉన్న వారికి లీజులు మంజూరు చేసే దొడ్డిదారి ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీని వలన 6వేలకుపైగా దరఖాస్తులు అర్హత

కోల్పోయాయి. ఇపుడు నూతన పాలసీలో ఆక్షన్ పద్ధతిని రద్దు చేసి పాతపద్ధతినే పునరుద్ధరించనున్నారు. – రెన్యువెల్స్‌కి కూడా వసూలు చేస్తున్న ప్రీమియం 10రెట్ల వార్షిక డెట్ రెంట్ నుంచి 5 రెట్లకు తగ్గించారు. ఇది రెండు దశలలో చెల్లించే వెసులుబాటును కల్పించారు. పూర్తి ప్రీమియం చెల్లించిన తేదీ లేదా దరఖాస్తు సమయానికి సంబంధం లేకుండా అన్ని రెన్యువల్ దరఖాస్తులు ఆరునెలలు పాటు పరిగణిస్తారు. అపుడు తగ్గించిన ప్రీమియంతో వాటిని సమర్పించవచ్చు డెట్‌రెంట్లను ఖనిజ ప్రాతిపదికన తిరిగి సవరించారు. ఇప్పటి వరకూ ప్రతికూలంగా ఉండే త్రైమాసిక సెటిల్‌మెంట్‌కు బదులుగా వార్షిక సెటిల్ చేయగలిగే విధంగా మార్చారు. దీనివలన లీజుదారులు తమ నిధులను సమర్థవంతంగా వినియోగించగలుగుతారు. –కొత్త లీజులు, రెన్యూవల్స్‌కు గరిష‘ కాలపరిమితిని పెంచారు. గ్రానైట్‌కు కొత్త లీజుకు 20ఏళ్ల నుంచి 30 ఏళ్లకు, రెన్యూవల్స్‌కు 10 నుంచి 20ఏళ్లకు పెంచారు. పూర్తి ప్రీమియం చెల్లించి గతంలో మంజూరైన రెన్యువల్స్ కూడా ఇపుడు ఈ కొత్త కాలపరిమితికి అనుగుణంగా సర్దుబాటు చేయటం ఓనర్లకు కలిసి వచ్చే అంశంగా ఉంది –గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల పరిష్కారానికి వన్‌టైం సెటిల్‌మెంట్‌ని తీసుకురానున్నారు. ఒక సంవత్సర కాలపరిమితితో ఓటీఎస్‌ను ప్రవేశపెట్టారు. –జరిమానాలు కూడా భారీగా తగ్గించారు. పదిరెట్ల సీనరేజి ఫీజు నుంచి రెండు రెట్లు, ఐదు రెట్లు నుంచి ఒక రెట్టుకు తగ్గించారు. దీనివలన మూసివేసిన గనులను మళ్లీ ప్రారంభించే అవకాశం ఉంటుంది. కేసుల భారం తగ్గుతుంది. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సులభంగా వసూలు అవటం ద్వారా ఇటు ప్రభుత్వానికి సైతం లాభదాయకంగా ఉంటుంది. – డంపింగ్ రాళ్లను అధికారికంగా విక్రయించేందుకు నూతన పాలసీ వెసులుబాటు కల్పించింది. రోడ్ మెటల్‌కు నామినల్‌గా వసూలు చేసే ఫీజును చెల్లించి విక్రయించుకోవచ్చు. దీని వలన అక్రమంగా తరలుతున్న డంపింగ్ రాళ్లకు చెక్ పడటమే కాక ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది. ఓనర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యర్థాల డంపింగ్ కోసం అదనంగా భూమిని పొందే వెసులుబాటును కల్పించారు. అయితే దీనికిగాను మూడు రెట్ల డెట్ రెంట్‌ని వసూలు చేస్తారు. –కుటుంబ సభ్యులకు లీజు బదిలీపై ఫీజు మినహాయింపునిచ్చారు. తండ్రి, తల్లి, కొడుకు, కుమార్తె వంటి ప్రత్యక్ష కుటుంబ సభ్యులకు లీజులను సులభంగా బదిలీ చేసుకోవచ్చు సీనరేజి వసూలు చేసే ప్రక్రియను మార్పుచేశారు. రాష్ట్రం అంతా ఒకేవిధంగా వసూలు బాధ్యతను కాంట్రాక్ట్ ఏజెన్సీకి అప్పజెప్పనున్నారు. దీనివలన ప్రభుత్వ ఖజానాకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది.

**–లీజు జీవితచక్రం మొత్తం డిజిటల్ పోర్టల్ ద్వారా నిర్వహిస్తారు. లీజుదారులకు స్టార్ రేటింగ్‌ని నిర?యిస్తారు.** – తమకు మంజూరైన లీజుల్లో ఇప్పటివరకూ జరిపిన తవ్వకాలపై డ్రోన్ల ద్వారా సర్వే నిర్వహించి అనుమతులు మేరకు తవ్వకాలు జరిపారా లేదా? అని నిర్ధారించనున్నారు. పాలసీలో కొత్తగా తీసుకున్న ఈ నిర?యం ఓనర్లకు చేదు గుళికలా మారింది. దీనిపై ప్రాక్టికల్‌గా ఎదురయ్యే సమస్యలపై ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లే యోచనలో ఓనర్లు ఉన్నారు. –మొదలుపెట్టకుండా ఉన్న లీజు గడువును ఒక సంవత్సరంలో శాస్త్రీయంగా మూసివేయాలి.

# ఫోర్జరీతో హాంఫట్

చేయించుకున్నారు. ఈ విషయం బయటకు పొక్కి రెవెన్యూ అధికారుల ద ృష్టికి వెళ్లడంతో అవాక్కయ్యారు. వాస్తవానికి ప్రభుత్వం మంజూరు చేసిన నివేశన స్థల ధ్రువీకరణ పత్రాలకు కూడా రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేదు. అయినా కాసుల కక్కుర్తితో అధికారులు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ అక్రమ తంతు డివిజన్‌లోని పెద్దారవీడు మండలం దేవరాజుగట్టులో చోటుచేసుకుంది. పట్టా భూముల యజమానుల ఫిర్యాదుతో ప్రస్తుతం రెవెన్యూ అధికారులు నివేదిక తయారుచేసి పోలీసుస్టేషన్‌లో అందజేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసేందుకు సిద్ధమయ్యారు.

**రూ.కోటి విలువైన భూమిని కొట్టేసేందుకు కుటిల యత్నం**

పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలోని సర్వేనంబర్ 213లో సంగు రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తికి 13 సెంట్ల భూమి ఉంది. 2011లో దాన్ని దేవరాజుగట్టు గ్రామస్థుల నుంచి కొనుగోలు చేశాడు. ఆ భూమి జాతీయ రహదారి 544ని ఆనుకుని ఉండటంతో మార్కెట్ విలువ ప్రకారం రూ.కోటిపైనే ఉంది. ఎలాగైనా దాన్ని కాజేయాలని మండల కేంద్రమైన పెద్దారవీడు చెందిన విద్యుత్ శాఖలో పనిచేసే ఓ ఉద్యోగి పథకం పన్నాడు. దొంగపత్రాలు స ృష్టించి ఎలాంటి భూమినైనా కాజేయడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. అనుకున్నదే తడవుగా పెద్దారవీడు తహసీల్దార్ దాసు సంతకాన్ని ఫోర్జరీ చేశాడు. 2024 ఫిబ్రవరిలో జారీ చేసినట్లుగా మండల కేంద్రానికి చెందిన దుగ్గెం భాస్కర్, వేశపోగు అచ్చమ్మ, ఆరవీటి కొండయ్య అనే ముగ్గురికి ఒక్కొక్కరి 120 గజాల చొప్పున నివేశన స్థల పట్టాలు తయారు చేశాడు. వాటిని చూపించి పల్నాడు జిల్లా వినుకొండ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాడు. అందుకు అవసరమైన వీఆర్వో ధ్రువీకరణపత్రాన్ని కూడా ఫోర్జరీ సంతకాలతో తయారు చేశాడు. అనంతరం ఆ భూమిలోకి వెళ్లి శుభ్రం చేస్తున్న క్రమంలో భూయజమాని రాజశేఖర్‌రెడ్డి అడ్డుకోవడంతో అక్రమం బహిర్గతమైంది.

**భూయజమాని ఫిర్యాదుతో కదిలిన డొంక** దొంగ రిజిస్ట్రేషన్ పత్రాలతో భూమిలోకి ప్రవేశించిన సదరు మండల కేంద్రానికి చెందిన ముగ్గురు తొలుత భూయజమానిపై దౌర్జన్యానికి దిగారు. భూయజమాని ఆ రిజిస్ట్రేషన్ పత్రాలను తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి మొత్తం రికార్డులను పరిశీలించారు. నివేశన స్థల పత్రాలు దొంగవి స ృష్టించినట్లు నిర్ధారించుకుని తొలుత వీఆర్వో భాస్కర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వాటిని పూర్తిగా పరిశీలించిన వీఆర్వో భాస్కర్‌రెడ్డి ఒక నివేదికను తయారుచేసి తహసీల్దార్ శైలేంద్రకుమార్‌కు ఇచ్చారు. స్థల ధ్రువీకరణ పత్రంలో 2024 ఫిబ్రవరి 30న పట్టాను తయారు చేసినట్లు ఉంది. అంతేకాక 2024 ఫిబ్రవరిలో పనిచేసిన తహసీల్దార్ సంతకం కూడా తేడాగా ఉంది. రిజిస్ట్రేషన్ కోసం స ృష్టించిన వీఆర్వో ధ్రువీకరణ పత్రంలో కూడా ఎన్.భాస్కర్‌రెడ్డి బదులు జి.భాస్కర్‌రెడ్డి అని వీఆర్వో సంతకాన్ని చేశారు. వీటన్నింటినీ పేర్కొంటూ దొంగ ధ్రువీకరణ పత్రాలు స ృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శైలేంద్రకుమార్ దేవరాజుగట్టు పోలీసు స్టేషన్‌కు మంగళవారం ఫిర్యాదును పంపారు. దీనిపై ఎస్సై అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా తాను మార్కాపురంలో క్రైం మీటింగ్‌లో ఉన్నానని చెప్పారు. స్టేషన్‌కు వెళ్లిన తర్వాత పరిశీలించి కేసు నమోదు చేస్తానని తెలిపారు

# మద్యం స్కామ్‌లో సాయిరెడ్డికి పిలుపు

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బ ృందం(సిట్) మరో అడుగు ముందుకేసింది. మద్య నిషేధం హామీ ఇచ్చి దేశంలో ఎక్కడా లేని ధరలతో మందుబాబులను దోచుకుని, నాసిరకం మద్యం సరఫరాతో వారిని తీవ్ర అనారోగ్యానికి గురి చేసిన తాడేపల్లి బాస్ చీకటి గుట్టుమట్లు తెలిసిన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి నోటీసు జారీ చేసింది. ఈ నెల 18న విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలోని సిట్ ఆఫీసుకు ఉదయం 10గంటలకు రావాలని దర్యాప్తు అధికారి పేరుతో ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు. సెక్షన్ 179ప్రకారం ఈ నోటీసు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే, ఆ రోజు తనకు వేరే పనులు ఉన్నాయని, 17వ తేదీ అయితే రాగలనని సాయిరెడ్డి తెలిపారు. ఇందుకు సిట్ అధికారులు అంగీకరించారు. కాగా, లిక్కర్ స్కామ్‌లో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని గత నెల 12న కాకినాడ పోర్టు కేసులో విజయవాడ సీఐడీ అధికారుల ముందు హాజరైన సమయంలో విజయసాయి రెడ్డి మీడియా ముఖంగా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. జగన్ అక్రమాస్తుల కేసులతోపాటు ఆయన పార్టీ వైసీపీలో నంబర్ టూ గా ఉంటూ ఇటీవలే రాజకీయాలకు దూరమైన సాయిరెడ్డి నాడు (2019) లిక్కర్ వ్యవహారంలో చక్రం తిప్పారు. ఆ తర్వాత రాయల సీమకు చెందిన ఎంపీ మిథున్ రెడ్డి చేతికి అంతా వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది. ఆయన తర్వాత రాజ్ కసిరెడ్డి ఏడంచెల వ్యవస్థను నడిపించడంలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది. లిక్కర్ బాక్స్‌పై రూ.150 నుంచి రూ.600వరకూ వసూలుచేసి నెలకు రూ.60కోట్లకు తగ్గకుండా చేర్చాల్సిన చోటుకు చేర్చడంలో రాజ్ కసిరెడ్డిది కీలక పాత్రగా గతంలో సీఐడీ తేల్చింది. నాసిరకం మద్యం కొనుగోలు, సరఫరా వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 20వేల కోట్ల రూపాయల వరకూ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇప్పటికే ప్రకటించారు. దీంతోపాటు మద్యం కొనుగోలు, లైసెన్స్‌ల మంజూరు, కమీషన్లు, లంచాల రూపంలో నాలుగు వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు సీఐడీ ఇప్పటికే నిగ్గు తేల్చింది.

# పార్టీ లైన్ దాటొద్దు

వస్తున్నాడు. అది ఆయన పరిధిలోని అంశం కాదు. అది ఆయన స్థాయీ కాదు” అని వ్యాఖ్యానించారు. క్రమశిక్షణ కలిగిన నాయకులుగా పార్టీ లైన్లోనే మాట్లాడాలని, పార్టీ బతికితేనే అందరమూ బతుకుతామని స్పష్టం చేశారు.మీరు ఎవరి గురించి మాట్లాడుతున్నారో.. వారు కూడా ఏమీ చేయలేరని పార్టీ నేతలకు చెప్పారు. తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం పార్టీ లైన్లోనే పని చేస్తామని, పార్టీని కాదని ఏమీ చేయలేమని తేల్చి చెప్పారు. పదవి దక్కకపోయినా అద్దంకి దయాకర్ పార్టీ లైన్లోనే ఉంటూ వచ్చారని, అన్ని సమీకరణలు కలిసొచ్చి ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు అవకాశం దక్కిందని వివరించారు. పార్టీ లైన్లోనే ఓపిగ్గా ఉన్నందున.. ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వాలన్న భావనకు అందరూ వచ్చారని, ఆయనలాగే అందరూ పార్టీ లైన్ దాటకుండా ఓపిగ్గా ఉండాలని హితవు పలికారు.

**ఎమ్మెల్యేలను కలుస్తా..!** వచ్చే నెల ఒకటో తేదీ నుంచి 15 రోజులపాటు పార్టీ ఎమ్మెల్యేలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆయా నియోజక వర్గాల్లో మళ్లీ గెలవాలంటే ఏయే పనులు చేయాలో నివేదికను సిద్ధం చేసుకుని ఉండాలన్నారు. ముఖాముఖి భేటీల్లో ఆయా నివేదికలను పరిశీలించి పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. అలాగే, మే ఒకటో తేదీ నుంచి జూన్ 2 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. వాటికి తాను హాజరవుతానని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అన్నారు. ఇక, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజకవర్గ అభివ ృద్ధి కోసం రూ.5 కోట్ల చొప్పున నిధులను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీఎల్పీ సమావేశంలో వెల్లడించినట్లు తెలిసింది. వచ్చే నెల నుంచి నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల ఎమ్మెల్సీలుగా ఎన్నికై సీఎల్పీ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్న విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లకు సన్మానం... అభినందన కార్యక్రమం జరిగింది. ఇక, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన ఎమ్మెల్యేల్లో కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు మాత్రమే సీఎల్పీ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేషకుమార్‌గౌడ్, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**భారత్ సదస్సుకు రాహుల్, ప్రియాంక** ఈనెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న భారత్ సదస్సుకు ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ హాజరు కానున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సదస్సును విజయవంతం చేసే బాధ్యతను మంత్రులు తీసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న ఎమ్మెల్యేలకూ బాధ్యతలు అప్పగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సూచించారు.

# ప్రపంచంలో వాడుకభాషలెన్నో ఉంటున్నా పాలనా భాషలూ అవసరమే.

మంత్రలయం ఏప్రిల్15 (నందిదినపత్రిక ప్రతినిధి) ప్రతిభాషపైనా, ఇరుగు పొరుగు అందరినీ తమ అభిరుచులను బట్టి ప్రోత్సహిస్తూనే వచ్చారు. కవితా వినోదంతోపాటు శాస్త్ర సాంకేతికాభివ ృద్ధి కూడా అవసరమే కాబట్టి , వైజ్ఞానికులను గూడా పరిపాలకులు ప్రోత్సహించారు. నాడు దేశమంతా పరిచయమైన సంస్కృత భాషలో గ్రంథరచన చేయించడం ఆ నాటి అవసరమైంది. ఈనాడు ఇంగ్లీష్ చదవడం శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతి కోసమే గానీ , షేక్స్పియర్ , మిల్టన్లను చదవడం కోసం కాదు గదా! గురుకులాలలో, సంస్కృత పాఠశాలల్లో అనేకశాస్త్ర విద్యలు బోధించే వారు. సాహిత్యం శాస్త్రపఠనానికి మూలాధారంగాభావించేవారు. గురుకులాలలో పొందిన జ్ఞానంతో తెలుగు మొదలైన ప్రాంతీయ భాషలను స్వయంగానే నేర్చుకొనే వారు. కవనశక్తి ఉంటే ఆయా భాషలు నేర్చుకొని, అన్ని భాషల్లోనూ పద్యరచన చేయవచ్చు. నన్నయ మొదలు అందరూ ఉభయ భాషాకావ్య రచనాభిశోభితులే. పురాణం చెప్పించుకొని , వినే సంప్రదాయం ఆ నాటి నుండి ఈనాటికీ ఉంది. విమలమతిన్ పురాణములు వింటిని అనేకములు అంటాడు రాజ రాజ నరేంద్రుడు. సంస్కృతంలో చదివి , తెలుగులో వివరించిచెప్పడం పురాణ ప్రవచన పద్ధతి. ఆపరంపర కొనసాగి, ఉభయ భాషా విదులు పురాణాలను తెలుగు పద్య రూపంలో నిబంధించడం ఆరంభమైంది. క్రమంగా ఛందో వ్యాకరణ గ్రంథాల రచనగూడ సంస్కృత సంప్రదాయంలోనే ఆరంభమైంది. దేశీయ ఛందస్సులకు గూడ వాటిల్లో కొంతస్థానం కల్గించడం జరిగింది.భావాను గుణమైన ఛందస్సు స్వీకరించడం మన భాష విశిష్టత. మన భాషలోనూ చిత్ర బంధ కవిత్వాలు,ద్వ్యర్థి, త్ర్యర్థి కావ్యాలు, అన్నీ సంస్క ృత మార్గంలోనే నడిచి మన్ననకెక్కాయి. రాఘవ పాండవీయము, హరిశ్చంద్ర నలోపాఖ్యానము, యాదవ రాఘవ పాండవీయము , నలయాదవ రాఘవ పాండవీయము వంటి గ్రంథాలు వెలువడి ప్రశంసా పాత్రం అయ్యాయి. ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసము ప్రతి పద్యంలోనూ అనేక బంధాలు కూర్చిన మహాప్రౌఢమైన భక్తిపూర? రచన. ఈమార్గవైఖరి తోపాటు వినగానే రసస్ఫూర్తి కలిగించేదే మంచి కావ్యం అనే అభిమాన బ ృందమూ ఏర్పడింది. కొందరికి తెలుగు గుణమగు కొందరికిని సంస్క ృతంబు గుణమగు అంటూ. అందరినీ ఒప్పించడానికి కవులు ప్రయత్నించారు.సంస్కృత, ప్రాక ృత భాషలు మన ఆంధ్రదేశంలో వ్యాపించి ఉండినందువల్ల అనేక పదాలు మన ఉచ్చారణకు అనుగుణంగా రూపు దిద్దుకొన్నాయి. తేట తెనుగు జానుతెనుగు అనే పేర్లతో కొందరు చెప్పిన భాష వాడుకలో ఉండే తేలికగా అవగతమయ్యే భాషే గానీ, అచ్చతెనుగు కాదు. తెలుగు గుణమగు అని భావించింది ఈ తెలుగే. సంస్కృతంలో శ్రీ హర్షుడు సాహిత్యం ద్వారా బహుశాస్త్ర జ్ఞానం తన పాఠకులకు కలిగించ దలచాడు. అలాంటి ఆలోచన మన కవులకూ లేక పోలేదు. వసుచరిత్ర కు సాటియైన ప్రబంధం ఈనాటికీ పుట్టలేదంటారు. ప్రతి పద్యమూ సంగీతబద్ధమై, సంస్కృతం మొదలైన భాషలలోకి గూడా అనువదించు కోబడ్డ మహా ప్రబంధమది. కొన్ని పద్యాలకు ఏడెనిమిది అర్థాలు వచ్చేట్టుగా కూర్చిన గ్రంథమది . ఇలాంటి కూర్పు , సమాసబంధమూ సంస్కృత సంబంధం వల్లనే మన భాషకు సమకూడింది. తెలుగుభాషలో రెండు మూడు పదాలకు మించి సమాసం కుదరదు. మన వాడుకలో అనేక సంస్కృత పదాలు స్థిరపడ్డాయి .అవి కష్టమనిపించవు. తిక్కన తెలుగు పదాలకంటే నన్నయ సంస్కృత పదాలే ఈ నాటికీ సులువుగా తెలుస్తున్నాయి. అచ్చ తెలుగులో కావ్య రచనకు కొందరుప్రయత్నించారు. యయాతి చరిత్ర ,నీలాసుందరీ పరిణయం ,రామాయణం అలాంటివి ఉన్నాయి. అవి తెలుగు వాళ్ల కు తేలికగా అర్థం కావు. ఆంధ్రనామ సంగ్రహం, ఆంధ్ర నామశేషం బట్టీ పట్టిన కొద్ది మంది భాషారాధకులకే అర్థం ఔతాయి.వాటిల్లో బమ్మదేవర, పుడమిదయ్యమ( బ్రహ్మ దేవా, బ్రాహ్మణా)వంటి పదాలు అసహజంగా కూర్చక తప్పలేదా కవులకు. తత్సమ పదాలు మాత్రం వదలివేసి వికృతి పదాలు, దేశ్యపదాలు మాత్రమే వాడాలని నియమం పెట్టుకోవడంతో భావాలకు సంకెళ్ళు వేసే పరిస్థితి ఏర్పడి, అలాంటి భాషలో అవి పుట్టాయి . కానీ ప్రజాదరణకు నోచుకోలేక పోయాయి.

శ్రమ ఏవ ఉదాహృతః అయిపోయింది. అవి వ్యాప్తిచెంద లేదు. ప్రౌఢభాష లేకుండా ప్రజలకు భక్తిని,ఉత్సాహాన్ని కలిగించే తత్వాలు ,యక్షగానాలు, బుర్రకథలు,తోలుబొమ్మలాట,తుమ్మెద పదాలు, నివాళి పదాలు,( పౌరాణిక ఇతివ ృత్తాలతో ఉన్నా) పదకవులు చక్కగా వ్రాశారు.ఇవి దేశీయమైనవిగా , సామాన్యప్రజల వాడుక మాటలతో, భాషాప్రాగల్భ్యం , అసహజాలంకారాలులేకుండా, అసహజ సంస్కృత పద ప్రమేయం లేకుండా ప్రజలనోట ఆవేశంలో పుట్టి పెరిగాయి. ఈనాటికీ ఈకవితలు జానపదుల నోళ్ళలో మెదులుతున్నాయి.ఈకాలంలోనూ సంస్కృత గ్రంథాలను పద్యాలలో అనువదించేవాళ్ళు, వచనంలోకి అనువర్తించే వాళ్ళూ లేకపోలేదు. సంస్కృత గ్రంథాలు చదవక పోయినా తెలుగుభాష పరిచయంతో మంచి పద్యాలు వ్యాకరణ దోషాలు లేకుండా చెప్పే యువతరమూ ఉన్నది.

సంస్కృతం చిరకాలంగా తెలుగు ప్రజలకు సన్నిహితమై వికాసానికి తోడ్పడింది గానీ , గుదిబండ కాలేదు. తమిళ దేశం మొండిగా సంస్కృత భాషకు ఎదురు నిలబడింది గానీ కన్నడ, మలయాళ భాషలు తెలుగు మాదిరిగానే అమర భాషా సాహచర్యంతో వ ృద్ధి పొందుతునే ఉన్నాయి.

# ప్రేమకు రాధాకృష్ణులు చిహ్నం

మంత్రాలయం ఏప్రిల్15 (నందిదినపత్రిక ప్రతినిధి) మన సంప్రదాయంలో, రాధా మరియు క ృష?ల దైవిక ప్రేమ కథ ప్రముఖంగా కనిపిస్తుంది. రాధా మరియు క ృష?ల కథ మొదట భాగవత పురాణంలో కనిపిస్తుంది.వారి కథను 12వ శతాబ్దంలో తూర్పు భారతదేశంలో నివసించిన జయదేవ రచించిన సంస్క ృత భక్తి కవిత “గీతగోవింద”లో మరింత వివరించబడింది.

**క ృష?డిని విష?వు యొక్క అవతారంగా భావిస్తారు.** క ృష?డు జన్మించినప్పుడు, అతని మామ, కంసుడు అనే రాజు అతనిని చంపమని ఆదేశిస్తాడు, వసుదేవుడు ఆశిశువును సురక్షితంగా దూరంగా తీసుకువెళతాడు. రాజకుటుంబానికి జన్మించిన క ృష?డు, బ ృందావనంలోని గోపాలకులు మరియు గోపకల మధ్య పెరుగుతాడు. గోపికలతో అన్ని రకాల ఆటల అల్లరిలో నిమగ్నమై, తన వేణువును వాయిస్తూ బ ృందావన అడవులలో తిరుగుతాడు. గోపికలందరూ క ృష?డితో ప్రేమలో పడ్డారు, మరియు అతను వారితో ప్రేమలో పడ్డాడు, కానీ అతను ఎక్కువగా ప్రేమించిన గోపిక పేరు రాధ .ఇది దైవిక ప్రేమ. భగవంతుని భర్తగా భావించే గోపికల ప్రేమ. ఇది అత్యంత స్వచ్ఛమైన ప్రేమ. .గోపికలు విశ్వంలో నివసించే అనేక జీవులను లేదా ఆత్మలను సూచిస్తారు, అయితే క ృష?డు ఈశ్వరుడు, ప్రభువు, సర్వోన్నతుడు. ఆత్మ పరమాత్మను చేరుకోవడమే జీవిత లక్ష్యం. ఈ ఆధ్యాత్మిక ప్రేమకు రాధ క ృష?లను ప్రతీకముగా చెప్తారు. కొందరు అడుగుతారు రాధా క ృష?ల వివాహం చేసుకోలేదా అనికానీ వారి మధ్య ఉన్న ప్రేమ అలౌకిక మైనది. పవిత్రమైనది.,

# చేతనైనంత కాలం చేయాలి పని

## – చిరు వ్యాపారంతో జీవనోపాధి

## – యువతకు ఆదర్శంగా వ ృద్ధులు

“చేతనైనంత కాలం పని చేయాలి.. వయసు 60 దాటినంత మాత్రాన బాధ పడాల్సిన పనేముంది.. వయసుదేముంది.. ఏటికేడు పెరుగుతనే ఉంటది.. సొంత అవసరాల కోసం ఎవరిపైనా ఆధారపడకుండా బతకాలి.. అయిన వారైనా సరే.. కాని వారైనా సరే.. చేయి చాచి వారిని అడిగే అవసరం లేకుండా జీవించాలి” అంటున్నారా వ ృద్ధులు. కానీ చిన్న చిన్న సమస్యలకే కుంగిపోతున్నారు కొందరు యువకులు.. సులభంగా లక్షల రూపాయలు సంపాదించాలన్న అడ్డదారులు తొక్కుతున్న వారు మరికొందరు.. బెట్టింగులు, ఆన్‌లైన్ గేమ్స్ పేరుతో డబ్బును తగలేసి అప్పుల పాలవుతున్నారు ఇంకొందరు... ఆశించినది దక్కక కొందరు.. అప్పుల పాలై మరి కొందరు... జీవితాలను ఆగం చేసుకుంటున్నారు.... వారికి బతుకు అర్థాన్ని నేర్పిస్తున్నారీ వ ృద్ధులు. సమస్య ఉన్న చోటే పరిష్కారమూ ఉంటుందని నిరూపిస్తున్నారు. హాయిగా, ఆనందంగా బతికేందుకు లక్షల రూపాయలు అవసరం లేదని చెప్తున్నారు. ఉన్నదానితోనే సంత ృప్తిగా జీవించడం ఎలాగో ఆచరించి చూపిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాంటి వారిలో కొందరిని ‘ఆంధ్రజ్యోతి’ పలుకరించింది. వారి జీవన శైలిని తెలుసుకున్నది... ఆ వివరాలు..

**30 ఏళ్లుగా సీజనల్ వ్యాపారం** ఈమె పేరు తెలుగు శంకరమ్మ. అయిజ పట్టణానికి చెందిన ఈమె 30 ఏళ్లుగా ఫుట్‌పాత్ మీద చిన్న బండిపై నిమ్మకాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంది. నిమ్మకాయలతో పాటూ ఆయా సీజన్ల వారీగా గంగరెగుపళ్లు, మామిడి పళ్ల వ్యాపారం చేస్తోంది. ఎండ, వాన, చలి ఏ కాలమైనా ఆమె మాత్రం తన వ్యాపారాన్ని ఆపలేదు. పొద్దస్తమానం నిమ్మకాయలు అమ్మితే వచ్చే కొంత డబ్బు ఇంట్లో కూరగాయలకు సరిపోతాయని చెప్తోంది. ఆమె భర్త 10 ఏళ్లుగా కాళ్ల నొప్పులతో ఇంటి వద్దే ఉంటున్నాడు. ఇద్దరు కొడుకుల్లో ఒకరు రోజూ తోటలకెళ్లి నిమ్మకాయలు తెస్తారు. మరొకరు సీజన్‌లో మామిడి తోటలను గుత్తకు తీసుకొని జీవనం గడుపుతున్నాడు. సొంత పొలం కూడా లేకపోయినా, చిరు వ్యాపారం ద్వారా వచ్చే కొద్దిపాటి ఆదాయంతోనే తామంతా సంతోషంగా జీవిస్తున్నామని ఆమె తెలిపారు. చేసే పని చిన్నదా, పెద్దదా అని చూడకుండా, ప్రతీ ఒక్కరు నడుము వంచి పని చేసుకోవాలని సూచించారు.

**– తెలుగు శంకరమ్మ, అయిజ**

**కష్టం విలువ తెలుసు** చిన్నప్పటి నుంచి మాకు కష్టం విలువ తెలుసని, అందుకే ఉన్న దాంట్లోనే హాయిగా బతుకుతున్నామని అయిజకు చెందిన భీమక్క చెప్తోంది. ప్రస్తుతం ఈమె వయసు 62 ఏళు ్లు. దాదాపు 40 ఏళ్లుగా రోడ్డు పక్కన పండ్ల వ్యాపారం చేస్తూ జీవిస్తోంది. సీజనల్‌గా వచ్చే బొప్పాయి, కలంగిరి, జామ, సపోటా తదితర పళ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. భర్త మూడేళ్ల క్రితం మరణించాడు. ఇద్దరు కొడుకులున్నారు. వారికి రెండు ఎకరాల పొలం ఉంది. అయినా ఎవరిపైనా ఆధారపడకుండా బతకాలని, కాళ్లు, చేతులు పని చేసినన్ని రోజులు తనకు నచ్చిన పని చేస్తూ బతకడమే తన ఆలోచన అని ఆమె తెలిపారు. ఎండనకా, వాననకా రోజంతా బండిపై కూర్చుని పండ్లు అమ్మితే రెండు వందల రూపాయల వరకు వరకు మిగులుతాయని చెప్పారు. రోజూ ఇంటి నుండి పండ్లను తీసుకురావడం, తీసుకెళ్లడం, ఆటోకు రూ, 60 ఖర్చు కాగా రూ, 100 నుంచి రూ, 140 వరకు ఆదాయం వస్తోంది. ఉన్నదాంట్లో త ృప్తిగా బతకడం మాకు తెలుసని, కానీ నేటి తరం యువతీ, యువకులు పెద్దగా పనిచేయకుండానే డబ్బులు రావాలని ఆరాటపడుతున్నారని, అడ్డదారులు తొక్కుతున్న వారిని చూస్తే చాలా బాధ అనిపిస్తుందన్నారు.

**– భీమక్క (ఇందమ్మ), అయిజ**

**కుటుంబానికి ఆసరాగా ఉండాలని..** ఈమె పేరు మారెమ్మ. వయసు 65 ఏళ్లు. అయిజ మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఈమె 20 ఏళ్లుగా సీజన్‌లో వచ్చే పండ్ల వ్యాపారం చేస్తోంది. తోటల నుంచి పండ్లు కొని, అయిజలో వీధివీధి తిరుగుతూ విక్రయిస్తూ జీవనం గడుపుతోంది. ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఉన్న



ఎకరం పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కొడుకు, కోడలు బతుకుతున్నారు. తాను కూడా ఏదో ఒక పనిచేసి కుటుంబానికి ఆసరగా ఉండాలని ఈ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాటి ముంజలను వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి, వాటిని అయిజ పట్టణంలో వీధివీధి తిరుగుతూ ప్రజలకు, ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాల యజమానులకు విక్రయిస్తోంది. మా కాలానికి.. ఈ కాలానికి చాలా తేడా కనిపిస్తోందని ఆమె అంటున్నారు. చాలా మంది పని చేయకుండానే డబ్బులు రావాలని ఆశ పడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న సమస్యలకే భయపడి చనిపోవడం చూస్తే బాధ అనిపిస్తోందన్నారు.

# మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆప్కాస్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 .పల్లె వెలుగు** ):రాష్ట్రవ్యాప్తంగా ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ (కాంట్రాక్ట్%ం% ఔట్సోర్సింగ్ )కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులందరికీ 21వేల రూపాయల వేతనాలు చెల్లించాలని కోరుతూ నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి, నంద్యాల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్,ఉపాధ్యక్షులు రామక ృష?,బాలదుర్గన్న, ఆదాము, సహాయ కార్యదర్శులు క ృష?య్య, మురళి, సిద్దయ్య వీరితోపాటు మరో వంద మంది స్ట్రీట్ లైటింగ్, వాటర్ వర్క్స్,పంప్ హౌస్,ఆఫీస్ స్టాఫ్ కంప్యూటర్ ఆపరేటర్స్, కార్మికులు పాల్గొన్నారు.అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు కే మహమ్మద్ గౌస్ సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, ఆఫీస్ స్టాఫ్, పంప్ హౌస్ వర్కర్స్, వాల్ ఆపరేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్ మొత్తం 268 మంది కార్మికులు ఆప్కాస్ లో పనిచేయడం జరుగుతుంది. ఇటీవల మంత్రివర్గం రద్దు చేయాలని నిర?యం చేయడం జరిగింది. అయితే దీనిపైన అనేక అనుమానాలు ఉన్నాయి.ఆప్కాస్ రద్దు చేస్తే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకుండా కాంట్రాక్ట్ %ం% ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కుటుంబాలను ఆదుకోవాలని, అదేవిధంగా ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ తులసిరామ్ మధు, బసవయ్య, రాజశేఖర్ లు చనిపోవడం జరిగింది. వారి స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబం ఆదుకునేందుకు ఎక్స్రేషియా 7 లక్షలు ఇవ్వాలి. అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవి విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలి.దహన సంస్కారాలకు 20వేలు ఇవ్వాలి.సంక్షేమ పథకాలు అమలు చేయాలి.రిస్క్ అలవెన్స్, టి. ఎ, డి. ఎ లు చెల్లించాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ (10సంవత్సరాలకు 75,000/-) ఇవ్వాలి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలరని కోరారు.

## పురాణ ఇతిహాసాల గురించి చేసిన విశేష కృషికి ఆత్మీయ సత్కారం



**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 15 పల్లె వెలుగు** శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రామాయణ అవగాహన పరీక్ష నిర్వహించి నేటి భారతదేశ ప్రజలలో ముఖ్యంగా మొబైల్స్ లో ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై మానవ సంబంధాలను, భారతీయ పురాణాలను, సంస్క ృతి సంప్రదాయ మూలలను మరిచిన నేటి యువతలో పురాణాల గురించి అవగాహన కల్పించేందుకు రామాయణ , మహాభారత, భాగవతాల్లో భారతీయ ఇతిహాసాల ఇతివ ృత్తాల గురించి గత ఐదు సంవత్సరాల నుండి వేర్వేరు ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేసి మరియు హైందవ సమాజం గురించి చేస్తున్నటువంటి నిర్విరామ క ృషి చేస్తున్నటువంటి శ్రీ పకీర్వాది మంజునాథ్ కి ఇటివలే గత నెల మార్చి 23వ తేదీ నంద్యాలలో నిర్వహించిన రామాయణ అవగాహన పరీక్ష లో వయోభేదం లేకుండా పుర ప్రజలు , విద్యార్థులు దాదాపు 350 మంది వరకు పాల్గొన్నారు. అందులో భాగం విజేతలకు ఈరోజు నంద్యాలలో బొమ్మల సత్రంలోని శ్రీ సాయిబాబా ఆలయం నందు ప్రముఖుల చేత బహుమతి ప్రధానం జరిగింది ఇందులో విజేతగా నిలిచి 97.5 మార్కులు సాధించిన బిడికికారి వివేక్ కు కూడా జ్ఞాపిక బహుమతి ప్రదానం జరిగింది ... ఈ సందర్భంగా పి.మంజునాథ్ గారు చేస్తున్నటువంటి విశేష క ృషికి అభినందిస్తూ... నంద్యాల ఆరెకటిక సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన సాంస్క ృతిక సంస్థ యువజన ఉపాధ్యక్షులు శ్రీ బిడికికారి నాగేంద్ర రావు ఒంటిమిట్ట శ్రీరాముల వారి ప్రసాదం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది..

# గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణము, మరమ్మత్తులు పూర్తిగా చేసి ఆయకట్టుకు, ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలి




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు** ):ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టులో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణము, మరమ్మత్తులు పూర్తిగా చేసి ఆయకట్టుకు, ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి అనుబంధ సంస్థ ఎస్ఆర్బిసి ఆయకట్టు పరిరక్షణ సమితి ఆద్వర్యంలో మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర ఎస్ఆర్బిసి ఆయకట్టు రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ రాయలసీమలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు ఎస్ ఆర్ బి సి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంజయ్య ముఖ్యమంత్రిగా ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ చేశారనీ, ఈ ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సహకారం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. వెనకబడిన రాయలసీమలోని 1,90,000 ఎకరాలలో సిరులు కురిపించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించిందని తెలిపారు.ఎస్ ఆర్ బి సి ఆయకట్టుకు నీరు సకాలంలో సక్రమంగా అందించడానికి కీలకమైనది గోరుకల్లు రిజర్వాయర్. గోరుకల్లు రిజర్వాయర్ భద్రతకు కీలకమైన నిర్మాణాలను ఐదు సంవత్సరాల క్రిందట అర్ధాంతరంగా ఆపారనీ, దీనికి తోడు రిజర్వాయర్ నిర్వహణ లోపాలతో అనేక చోట్ల రిజర్వాయర్ రివిట్మెంట్ కూడా కిందికి జారిందని ఆందోళన వ్యక్తం చేశారు.శ్రీశైలం రిజర్వాయర్ లో నీరు ఉన్నప్పుడు బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గోరుకల్లు వరకు ఉన్న కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసీ ల నీటిని ఈ రిజర్వాయర్లో నింపడానికి అవకాశం ఉందనీ.. అయితే, రిజర్వాయర్ తెగిపోతుందన్న భయంతో కేవలం 1/2 టి ఎం సీ నీటిని మాత్రమే రిజర్వాయర్ లోనికి తీసుకొనివస్తున్నారు... దీని వలన శ్రీశైలంలో వరద ఉన్నప్పటికీ రిజర్వాయర్ లో నీటిని నింపుకొనలేని దుస్థితి ఏర్పడిందన్నారు.శ్రీశైలంలో వరద ఉన్న సందర్భేలో సకాలంలో గోరుకల్లు నింపలేకపోతే 190000 ఎకరాల ఎస్ ఆర్ బి సి ఆయకట్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గాలేరు నగరి ప్రాజెక్టుకు కీలకమైన గండికోటకు, మైలవరం, ఔక్ రిజర్వాయర్ల కు గోరుకలు రిజర్వాయర్ నుండి క ృషా? జలాలను పంపాల్సి ఉంటుంది. ఈ రిజర్వాయర్ల ఆధారంగా 150000 ఎకరాలకు పైగా ఆయికట్టుకు సాగునీరు అందించాల్సి ఉంది. అత్యంత కీలకమైన గోరుకల్లు రిజర్వాయర్ భవిష్యత్తు మీద ఆధారపడిన సుమారు మూడు లక్షల ఎకరాల ఆయకట్టు ద్వారా ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన జరుగడమే గాక లక్షలాది ప్రజలకు త్రాగునీరు లభిస్తున్నదన్నారు.ఈ రిజర్వాయర్ నిర్మాణం, మరమ్మతులు పూర్తిగా చేయకపోతే వ్యవసాయ ఉత్పాధన నష్టం, లక్షలాది ప్రజలకు త్రాగునీరు ఇబ్బందితోపాటు గోరుకల్లు నుండి నంద్యాల పట్టణం వరకు ఉన్న ప్రజల ప్రాణాలకు భరోసా లేకుండా పోతున్న విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ పాలకులు తక్షణమే ఈ రిజర్వాయర్ భద్రతను గమనంలోకి




తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎస్ఆర్బిసి ఆయకట్టు పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీటి హక్కులున్న ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టు పరిరక్షణకు కీలకమైన గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు కేటాయించి వచ్చే ఖరీఫ్ సీజన్ కు పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేసారు.అనంతరం పాణ్యం తహశీల్దారు నరేంద్రకుమార్ రెడ్డికి వినతిపత్రం అందచేసారు.ఈ విషయంపై తహశీల్దారు స్పందిస్తూ.. గోరుకల్లు రిజర్వాయర్ పై రైతులు ఇచ్చిన వినతిపత్రంను జిల్లా కలెక్టర్ కి మరియు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ కు పంపుతామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఆర్బిసి ఆయకట్టు పరిరక్షణ సమితి నాయకులు మురళీనాథ్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం కన్వీనర్ కొండారెడ్డి, శేషారెడ్డి,సమాజ్ వాది పార్టీ నాయకులు శివక ృషా?యాదవ్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రతినిధి వనం వెంకటాద్రి, నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, నెరవాడ ప్రసాద్ రెడ్డి, సూర్యమహేశ్వరరెడ్డి, మహిళా నాయకురాలు సీతక్క, ఎరువ రామచంద్రారెడ్డి, న్యాయవాది అసదుల్లా, కొణిదేడు శంకరయ్య మరియు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## గాలి వాన తో పంట భారీ నష్టం




**అనంతపురం జిల్లా ఏప్రిల్ 15 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపూర్ జిల్లా అంటేనే అయితే అతిపెద్ద, లేకపోతే అనావ ృష్టి. ప్రస్తుతానికి అతివ ృష్టి విలయతాండవం చేసింది. ప్రక ృతి మరోసారి రైతన్న మీద కన్నీరే చేసింది

**రైతన్నలు మరోసారి భారీగ నష్టపోయారు.** అసలు విషయానికి వస్తే, అనంతపురం జిల్లాలో మరో మరోసారి ప్రక ృతి వైపరీత్యం అనంతపురం జిల్లాలో సోమవారం సాయంత్రం బీభత్సం స ృష్టించింది. తాడిపత్రి, గార్లదిన్నె, పెద్దవడుగూరు, పుట్లూరు తదితర మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. గార్లదిన్నె లో భారీ వేప చెట్టు నేలకొరిగింది. గాలి వాన కు అరటి తో పాటు మొక్కజొన్న తదితరు పంటలు దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు. మరో వైపు నేడు జిల్లా లో వర్షం పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇక ప్రభుత్వం మే రైతన్న లను కాపాడాలి.

## వంటగది చెత్తతో సహజ ఎరువుల తయారీ... ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రయోగాలు







**పెద్దాయక్కలూరు అనంతపురం జిల్లా ఏప్రిల్ 15 పల్లె వెలుగు ప్రతినిధి** నేటి పిల్లలే రేపటి పౌరులు( శాస్త్రవేత్తలు) చాలామంది తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్ లో చదివించాలని కోరుకుంటూ,కానీ ప్రభుత్వ పాఠశాలలో కూడా కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా చదువు చెప్పడం జరుగుతుంది. అసలు విషయానికి వస్తే, పెద్దపప్పూరు మండలంలోని పెద్ద ఎక్కులూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులను ఉద్యాన పంటలకు ఉపయోగపడే సహజ ఎరువులను తయారు చేశారు. గుడ్డు పెంకులను పొడిచేసి, నిమ్మ లేదా బత్తాయి రసంలో కలిపి కాల్షియం లిక్విడ్, వయ్యారి భామ మొక్కలు ,మొక్క తో పోటాషియం లిక్విడ్ తయారు చేశారు. ఇది నేను ల్యాబ్ కు పంపించ గా, పాజిటివ్ రిజల్ట్ వచ్చిందని హెచ్ఎం మోహన్ రెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు. ప్రక ృతి వ్యవసాయం లో భాగంగా ఈ రాజా ఎరువులను తయారు చేశామన్నారు. రసాయన ఎరువులు వాడి ఆయుష్షుని తగ్గించుకోవడమా? లేక సహజ ఎరువుల వాడి ఆయురారోగ్యాలతో పదికాలాలతో పాటు చల్లగా ఉండమా? ఈ బడి పిల్లల ప్రయోగాలు సఫలీక ృతం కావాలని ఆశిస్తాం.

## కేజీబీవీని సందర్శించిన జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్,జి.సి.డి.వో.

### ముందుచూపు కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు అధికారులు..



**మర్రిపాడు ఏప్రిల్ 15 పల్లె వెలుగు:** మర్రిపాడు మండల కేంద్రంలోని కే.జి.బి.వి పాఠశాలను నెల్లూరు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి. వెంకట సుబ్బయ్య, మరియు జి.సి.డి.వో టి. మమత మంగళవారం నాడు సందర్శించడం జరిగింది.ఈ సందర్శన లో భాగంగా స్కూల్ ప్రాంగణం ను పరిశీలించి ప్రాంగణం శుభ్రంగా ఉందని సంత ృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనకార్యక్రమంను పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు వంటలను చేస్తున్నారని... విద్యార్థినీలతోపాటు భోజనం చేసి వంటలు రుచిగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం స్టోర్ రూం, కిచెన్ ను పరిశీలించడం జరిగింది.తదుపరి స్కూల్ రికార్డ్స్ పరిశీలించి తదుపరి పాల్ ల్యాబ్ ను సందర్శించడం జరిగింది.అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు. మంగళవారం నాడు జరుగుతున్న సాంఘిక శాస్త్రం పరీక్ష ను పరిశీలించి విద్యార్థినులకు తగు సూచనలు ఇచ్చారు.అనంతరం ఉపాధ్యాయురాలు తో మీటింగ్ ఏర్పాటు చేసి తొమ్మిదవ తరగతి పిల్లలకు జరుగుతున్న "ముందు చూపు" కార్యక్రమం గురించి చర్చించారు మరియు పదవ తరగతి ఫలితాలు 100% రావాలని తెలియజేశారు. ఇంకా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగు పరచ వలిసినది గా తెలియజేశారు. అనంతరం కొత్త భవన (జూనియర్ కాలేజి) నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయినీలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిద్దాం..

### కమిషనర్ ఎన్ మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 15 పల్లె వెలుగు** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అదుతేంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ గుడిలో జాతరకు చేయాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక ృష?, అన్ని విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. గతంలో ఏర్పాట్లు, ప్రస్తుతం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతర వైశిష్ట్యానికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేయాలని, వాహనాలు పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, భక్తులు పొంగళ ్ళ పెట్టుకునేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట తాతయ్య గుంట గంగమ్మ గుడి ఈఓ జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్ సుమతి ఉన్నారు.



## కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర 'దిశ' కమిటీ సభ్యుడు

**కర్నూలు పల్లె వెలుగు** నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబును రాష్ట్ర అభి ృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక 'దిశ' కమిటీ సభ్యులు పేరపోగు చిన్న పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో కలిసి, శాలువా కప్పి సత్కరించారు. ఇటివల దిశ కమిటి సభ్యులుగా నియమించిన పవన్‌ను కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.



# నేటి విద్యార్థులను రేపటి భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది



### పాఠశాల స్థాయి నుండి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలి విద్యాభివృద్ధికి,ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యంత ప్రాధాన్యత ప్రతీ విషయాన్నీ తెలుసుకోవాలనే ఉత్సుకత కలిగినప్పుడే విద్యార్థులు జీవితంలో ముందుకు వెళతారు- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లాలోని 50 ఉన్నత పాఠశాలలకు 2 కోట్ల విలువైన ప్రయోగ పరికరాలు అందించిన ఎంపీ

ఏలూరు,చీఫ్ బ్యూరో ఏప్రిల్, 15:పల్లె వెలుగు నేటి విద్యార్థినీ, విద్యార్థులను రేపటి భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు 2 కోట్ల విలువైన ప్రయోగ పరికరాలను అందించే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.. ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మన దేశం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదన్నారు. పాఠశాలల స్థాయి నుండి విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని, ప్రతీ విషయాన్నీ తెలుసుకోవాలనే ఉత్సుకతను విద్యార్థులలో రేకెత్తినప్పుడే వారు జీవితంలో ముందుకు వెళ్తారన్నారు. విద్యా, వైద్యం రంగాలలో ప్రజలకు ఉత్తమ సేవలందించడం ప్రభుత్వ ప్రాధాన్యతన్నారు. రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, విద్యార్థులకు మంచి చదువుకునే వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యా బోధనలో ప్రయోగశాలలో నేర్చుకున్న విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు పేరుకుమాత్రమే ఉండేవన్నారు. , ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చి ప్రతీప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు, క్రీడామైదానాలు, అదనపు తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు . తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్య అభ్యసించానని, తాను చదివిన పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ అందించానన్నారు. ఏలూరు జిల్లాలోని ప్రతీ మండలంలోనూ 2 ఉన్నత పాఠశాలలను గుర్తించి, ఒకొక్క పాఠశాలకు 4 లక్షల రూపాయలు విలువ చేసే ప్రయోగ పరికరాలు అంధిస్తున్నానన్నారు. వీటిని చక్కగా వినియోగించుకుని విద్యార్థులు విద్యని అభ్యసించి అభివృద్ధిలోకి రావాలని, అదేసమయంలో సెల్ ఫోన్ లో సామజిక మాధ్యమాలకు బానిస కావద్దన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంపొందించే విధంగా 2 కోట్ల రూపాయలతో ప్రయోగ పరికరాలు అందించడం అభినందించదగిన విషయమన్నారు. జిల్లా పరిషత్ ద్వారా 50 లక్షల రూపాయలతో విజయకేతనం పుస్తకాన్ని విద్యార్థులకు అందించామని, వీటి వినియోగంతో పాఠశాలల్లో ఉతీర?తా శాతం పెరిగిందన్నారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి మాట్లాడుతూ క్లాస్ రూమ్ లో విన్న పాఠాలతో పాటు ప్రయోగాల ద్వారా తెలుసుకున్న జ్ఞానం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఏ రంగంలో అభిరుచి ఉందో తెలుసుకుని, ఆ రంగంలో వారికి ఉత్తమ విద్యను అందించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నానని, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఇంటర్మీడియట్ లో హెచ్.ఈ.సి., సీఈ.సి.,కోర్స్ లను ప్రవేశపెట్టాలని, అదేవిధంగా క్రీడామైదానాన్ని ఏర్పాటు చేయాలనీ కోరాగా, పరిశీలించి వెంటనే ఏర్పాటుచేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా పాఠశాలలో ప్రయోగశాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన షేక్ షాజితా, ఎండి. మొబినా లను దుశ్శాలువాతో ఎంపీ సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు అందరూ కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఇంచార్జ్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాఠశాల విద్యార్థినులతో సెల్ఫీ దిగి, ప్రతీ ఒక్కరి వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష?య్య (చంటి), డీఈఓ వెంకట లక్ష్మమ్మ,సర్వశిక్షా అభియాన్ ఏపిసి పద్మకుమార్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, స్థానిక కార్పొరేటర్ టి. అరుణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ కుమార్, పూజారి నిరంజన్, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వక్స్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ర్యాలీ..







మర్రిపాడ ఏప్రిల్ 15 పల్లె వెలుగు మర్రిపాడు మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణంలో ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి రషీద్, జిల్లా కమిటీ సభ్యులు యస్దాని భాషా, మండల ఉపాధ్యక్షులు రంతుల్లా , జిల్లా కమిటీ సభ్యులు హిమాం ఖాసీం, జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య,సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ భాషా , సీఐటీయూ మండల కార్యదర్శి రత్తయ్య ఆధ్వర్యంలో వక్స్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నదని . లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందుత్వ శక్తులు తలపడుతున్నాయి. ఇప్పుడు సరికొత్తగా వక్స్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని..ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్స్ ఆస్తులు అభివృద్ధికి కాదు. దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేన తో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాలకై బలపరచడంతో నిన్న ఈ బిల్లు ఆమోదం పొందింది. టిడిపి జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయనిఅన్నారు అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని,ఒకసారి వక్స్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్స్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయని,లక్షల ఎకరాల వర్ఫ్ ఆస్తులు కొల్లగొట్టబడతాయి. ఇతర మతాలవారు వక్స్ బోర్డుల్లో సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నది. ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడింది. దీన్ని వ్యతిరేకించాలి. ప్రతిఘటించాలి. ఇది కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకిక శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని కోరుచున్నదని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్. రఘు తనిఖీ

వెల్దుర్తి పల్లె వెలుగు..గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని మదార్ పురం మండల పరిషత్ పాఠశాలలో జరుగుచున్న నాలుగు రకాల వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమములో సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్. రఘు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ,వారు ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్తులో ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని,వివిధ కారణాలతో చిన్న వయస్సులో అనారోగ్య సమస్యలు వెంటాడుతుండడము ఆందోళనకు దారితీస్తుందని, సాధరణంగా పిల్లల్లో కనిపించే స్వల్ప అనారోగ్య లక్షణాలు ధీరకాలిక వ్యాధులుగా మారకుండా పరీక్షలు నిర్వహించి అందించడము జరుగుతుందని తెలిపారు.పిల్లలకు ఆరోగ్యంపై సరైన అవగాహన లేకపోవడంతో వివిధ రకాల రుగ్మతలు చుట్టుముదుతాయని వాటిని రక్షించేందుకు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు,సలహాలు ఇవ్వడం జరుగుతుందని, అవసరమున్న వారిని మెరుగైన ఆసుపత్రులకు తరలిస్తామని తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ అందజేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగము చేసుకోవాలని తెలిపారు.చిన్నారుల్లో శారీరక లోపాలు,అనారోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారము చుట్టింది,అప్పుడే పుట్టిన శిశువు నుంచి 18 ఏళ్ళ పిల్లల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉచిత వైద్యం అందించే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ చేపడుతుందని తెలిపారు.ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.గ్రహణమొర్రి,పెదవి చీలిక,వంకర పాదాలు,నడుము భాగము వృద్ధి లోపము,సంక్రమిక కంటి పొర,గుండె జబ్బులు,పుట్టుకతో వచ్చే చెవుడు,రేటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ ,రక్తహీనత,విటమిన్ల లోపము,మేధోపరమైన అసమానత,వయసుకు అనుగుణంగా మాటలు రాకపోవడము,ఆటిజం,అభ్యసన సమస్యలు, తలసేమియా,డౌన్ సింద్రోమ్,న్యూరల్ ట్యూబ్ లోపము సహ ఇతర 30 రకాల ఆరోగ్య సమస్యలు లోపాలు గుర్తించడానికి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్.శ్రీధర్ రెడ్డి , సామజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి ,ఆదిలక్ష్మి ,,సచివాలయ ఆరోగ్య కార్యకర్త వీణ , మగ ఆరోగ్యకర్త నాగన్న,ఆశా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



## వడ్డెర్లకు రాజకీయంగా చట్టసభలో ప్రాధాన్యత కలిగించాలి

### -ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు ):నంద్యాల వడ్డెర్లకు రాజకీయంగా చట్ట సభలో ప్రాధాన్యత కలిగించాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ మంగళవారం నాడు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నంద్యాలలోని సంఘం కార్యాలయంలో చల్లా వెంకటేష్ విలేకరుల తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నుంచి వడ్డెర్లు పార్టీకి అండగా ఉన్నారని అన్నారు .ఎమ్మెల్సీ నామినేట్ పదవులలో వడ్డెర్లకు స్థానం కలిగించాలని వడ్డెర్లు సమాజానికి రాజకీయ న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్లో లో సుమారు 40 లక్షల పైగా జనాభా కలిగిన వడ్డెర బీసీ కులం తెలుగుదేశం పార్టీ ఆవిరావేం నుంచి ఆ పార్టీకి అండగా నిలుస్తూ వచ్చిందని.నందమూరి తారక రామారావు పిలుపుతో వడ్డెర సామాజిక వర్గం పూర్తిగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉందని అలాగే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువనేత నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో వడ్డెర్ల సమస్యలు వారికి హార్దిక పరిస్థితులను అర్థం చేసుకొని పెద్దపీట వేసిందని తెలిపారు.అలాగే వడ్డెర కులానికి రాజకీయంగా సరైన ప్రధాన్యత ఇవ్వాలని అందులో ఇప్పుడు వదలబోవే ఎమ్మెల్సీ ఆమ్లెట్ పోస్టులో మరియు కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయించాలని అన్నారు .మైనింగ్ తో పాటు కాంటాక్ట్ పనులలో వడ్డరులకు రిజర్వేషన్ కలిగించాలని అన్నారు.

## ఉపాధి సిబ్బంది నీ దుర్భసలాడిన వారిపై చర్యలు తీసుకోవాలి



పాములపాడు ఏప్రిల్ 15 పల్లె వెలుగు -: పాములపాడు మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఈసీ మొల్ల మహమ్మద్ గౌస్ దౌర్జన్యంతో వేంపెంట ఫీల్డ్ అసిస్టెంట్ పై క్షేత్ర స్థాయిలో నాన దురాషేలాడటం జరిగింది. ఈసీ గౌస్ గారిని చట్ట ప్రకారము చర్యలు తీసుకోవాలని ఏవో మేడం కు వినతి పత్రం ఉపాధి సిబ్బంది ఇవ్వడం జరిగింది.ఇందులో 14 గ్రామాల పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ ప్రణాళిక,అవగాహన



మర్రిపాడు ఏప్రిల్ 15 పల్లె వెలుగు : మర్రిపాడు మండలం లోని స్థానిక శ్రీ శక్తి భవన్ లో జరిగిన ప్రకృతి వ్యవసాయ కన్వర్జెన్స్ మీటింగ్ లో మండలవ్యవసాయ అధికారి ఎస్.రామ్మోహన్ గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో 2025- 26 కు సంబంధించి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించాలని చెప్పారు అలాగే ప్రకృతి వ్యవసాయంలోని విధివిధానాలను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినగలమని సూచించారు.ఏపిఎం బుజ్జమ్మ మాట్లాడుతూ మహిళా సంఘాల్లో ఉండే పొలం కలిగిన రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని భూమిలేని నిరుపేద కూలీలు ఇంటి వద్ద పెరటి తోటలు వేసుకోవాలని ఆరోగ్యకరమైన కూరగాయలను పండించుకుని తినాలని చెప్పారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ఖరీఫ్ పంటకు ముందు వేయడం ద్వారా నేల సారవంతమై ప్రధాన పంటలకు పోషకాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విఏఏ లు, గ్రామ సంఘాల వివోఏలు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపాడు బస్టాండ్ సెంటర్లో రెండోరోజు అగ్నిమాపక వారోత్సవాలు..



మర్రిపాడు ఏప్రిల్ 15 పల్లె వెలుగు : మర్రిపాడు మండల కేంద్రం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు రెండోరోజు అగ్నిమపాక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమపాక శాఖ అధికారి వి పెంచలయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ సముదాయంలో ఉన్న దుకాణాదారులకు ప్రమాదాల నివారణపై కరపత్రాలు పంచుతూ అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి వి పెంచలయ్య మాట్లాడుతూ వారం రోజులు జరిగే అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రమాదాలు జరిగి ప్రదేశాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఒక్కరోజు ఒక్కో ప్రదేశంలో అంటే పెట్రోల్ బంకు, హొటల్స్ సమీపంలో, స్కూల్స్ లో, ఇండస్ట్రీయల్ ప్రదేశాలలో అగ్నిమపాక వారోత్సవాల అవేరేన్స్ కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ చిత్రకళా ప్రదర్శన లో పాల్గొన్న కోటేష్

### -స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా జరిగిన చిత్రకళా ప్రదర్శన



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో టార్చ్, కళాయజ్ఞం బృందం తో హైదరాబాద్ లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ "శిలా నిశ్శబ్దం "పేరిట జరిగిన చిత్రకళా ప్రదర్శన ఈ నెల 12,13,14 మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రదర్శనకు నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ పాల్గొన్నారు.12వ తేది తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష? ప్రారంభం చేసారు. ఈ చిత్ర ప్రదర్శన లో 50 మంది ప్రముఖ చిత్రకారులు, చిత్ర కారిణిలు పాల్గొని వారు వేసిన చిత్రాలు ప్రదర్శనలో ఉంచారు కాకతీయుల నాటి శిల్పకళ ను చిత్ర కళ ద్వారా చూపించారు. ప్రదర్శన లో వున్నా చిత్రాలకు అపూర్వ స్పందన వచ్చింది. సందర్శకులకు ఎంతో ఆకట్టు కున్నాయి. కళాకారులకు కళాభి మానులు ప్రశంసలజల్లు కురిపించారు.14 వ తేది ముగింపు వేడుకలలో సీఈఓ, స్థపతి ఈమని శివ నాగిరెడ్డి గారు, స్థపతి ప్రసాద్ చేతుల మీదులుగా చిత్ర కళా కారులకు ప్రసంశ పత్రాలను, జ్ఞాపికలు అందజేశారు. నంద్యాల నుండి కోటేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ చిత్ర కళా ప్రదర్శన ఘనంగా జరిగిందన్నారు. ఈ ప్రదర్శన ద్వారా ఎంతో మంది చిత్రకారులను, కళాభిమానులను కలుసుకోవడం జరిగిందన్నారు. నేను వేసిన "కాకతీయ శిల్ప కళ "చిత్రానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకు, ప్రముఖ చిత్ర కారులు, శిల్పి శేష బ్రహ్మం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రదర్శన చూడడానికి నంద్యాల నుండి ప్రముఖ చిత్ర కారులు కిషోర్, సుంకన్న, ఓబులేసు తదితరులు వచ్చారు.

## అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలి -సిఐటియు.

### వెలుగు ఆఫీసుకు తాళం వేసిన సిఐటియు నాయకులు.



బేతంచెర్ల ఏప్రిల్ 15( పల్లె వెలుగు. బేతంచెర్ల మండలంలో అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల నాయకులు ఎన్ వెంకట రమణ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వెలుగు కార్యాలయంలోకి ప్రవేశించి ఏపిఎం పై నినాదాలు చేశారు. వెలుగు సిబ్బంది కార్యాలయం అధికారులను బయటకు పంపించి వెలుగు కార్యాలయంనకు తాళం వేసి,నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వివో ఏ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు,మధు శేఖర్ లు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న వివోఏలను, గ్రామ ఐక్య సంఘాలలో ఎలాంటి తీర్మానాలు లేకుండా, గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ, మండల సమైక్యల తీర్మానం చేసి ఎపియం అక్రమంగా తొలగించడం చాలా దారుణం అన్నారు. వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏపీఎం నిబంధనలకు విరుద్ధంగా వివోఏలను తొలగించడం ఎంత వరకు సమం జసమని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే, గత ప్రభుత్వ హాయంలో ఉన్న నిర్బంధాలు ఉండవని, సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఓటు వేస్తే, చిరుద్యోగులైన,వివోఏ లను తొలగించడం అన్యాయమని వారన్నారు. తొలగింపుల్లో, నియామకాల్లో ఏపీఎం, సీసీలు ఎటువంటి జోక్యం తగదని గ్రామైక్య సంఘాల అభిప్రాయం మేరకే ఇవి జరగాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ,ఇప్పటికీ ఎవరిని కొనసాగించే పరిస్థితి లేదన్నారు.హైకోర్టు తీర్పును కూడా అమలు చేయని పరిస్థితి మండలంలో ఉందన్నారు. తక్షణమే తొలగించిన వివోలను వెంటనే విధులకు తీసుకోవాలని, లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూర్చోడానికైనా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు మరియు గ్రామ ఐక్య సంఘాల లీడర్లు, సభ్యులు, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

**-త్రాగు నీరు, రహదారి సౌకర్యాలను ఏర్పాటు చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు ):ప్రధానమంత్రి జన్మన్ క్రింద గిరిజన నివాసిత ప్రాంతాల్లో గుర్తించిన మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో ప్రధానమంత్రి జన్మన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్), డా జుగా (ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్) పథకాల గుర్తించిన 11 అంశాలలో పురోగతిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఓ ఐటిడిఏ వెంకట శివ ప్రసాద్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల్లో 48 గిరిజన నివాసీత ప్రాంతాల్లో పీఎం జన్మన్ కింద గుర్తించిన 11 అంశాలలో చేపట్టిన పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గూడెంలలో గ ృహ నిర్మాణాలకు సంబంధించి 527 ఇళ్లు మంజూరు కాగా వాటిలో కేవలం 92 మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. ఇంటి స్థలాలు కేటాయించిన వారికి తప్పనిసరిగా పొసెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని, సదరు సర్టిఫికేట్ ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అదనపు ఆర్థిక సహాయం వచ్చే అవకాశం ఉంటుందని సదరు విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. కొత్తపల్లిలో 38, పాములపాడులో 25, తదితర చెంచుగూడెంలలో 45 ఇళ్లు నూతనంగా మంజూరు అయ్యాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కపిలేశ్వరం నుండి జానాలలగూడెం వరకు వేస్తున్న 7.11 కి.మీ బిటి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, అదే విధంగా రోడ్లు లేని గ్రామాలు ఏవీ ఉండకుండా ఉపాధి హామీ ద్వారా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి జల్ జీవన్ మిషన్ క్రింద పివిటిజిలకు త్రాగు నీరు ఇబ్బంది లేకుండా 53 పనులు మంజూరు చేయడం జరిగిందని అందులో 11 మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్వబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. అదే విధంగా సున్నిపెంట గ్రామంలో త్రాగునీటి అవసరాల కోసం ప్రభుత్వానికి రూ.2,813 కోట్లతో డిపిఆర్ పంపడం జరిగిందన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రత ద ృష్ట్యా



తక్షణ చర్య నిమిత్తం డిఎంఎఫ్ క్రింద 40 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన గూడెంలోని గిరిజనులకు ఎప్పటికపుడు వైద్య సదుపాయాలు అందజేసేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎంజెఎవై కార్డుల ద్వారా 5 లక్షల వరకు దేశంలో ఎక్కడైనా వైద్య సదుపాయం పొందే అవకాశం ఉంటుందని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 25 లక్షల వరకు రాష్ట్రంలో ఉచితంగా వైద్య చికిత్సలు పొందే అవకాశం ఉన్నందున చెంచుగూడెంలోకి ప్రజలు అందరికీ సదరు కార్డులు అందజేయాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.సమగ్రశిక్ష ద్వారా వెలుగోడులో వంద పడకలు, కొట్టాలచెరువులో 50 పడకల కస్తూరిబా పాఠశాలల వసతి గ ృహాలకు భూమి పూజ చేశామని సదరు వసతి గ ృహాలను రానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని సమగ్రశిక్ష అధికారిని, పిఓ ఐటిడిఏను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వసతి గ ృహం నుండి పాఠశాల ఎక్కువ దూరంలో ఉంటే రవాణా సదుపాయం ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించి అవసరం ఉన్న చోట అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అందుకు 3 నుండి 5 సెంట్లు స్థలాన్ని గుర్తించాలని, స్థల సేకరణ సంబంధించి ఎటువంటి సమస్యలు ఉంటే తహశీల్దార్లను తెలియజేయాలన్నారు. మార్కెటింగ్ కు సంబంధించి శ్రీశైలం ట్రైబల్ మ్యూజియం సమీపంలో మల్టీపర్పస్ మార్కెటింగ్ సెంటర్ ఏర్పాటు కోసం కోటి రూపాయలు మంజూరు కావడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జనాలగూడెంలో విద్యుత్ లేకపోవడం వల్ల సుమారు 7 కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్లు వేసి గ్రామానికి విద్యుత్ సరఫరా చేసేనందుకు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారిని అభినందించారు. మొబైల్ టవర్ల ఏర్పాటు కోసం కొత్తపల్లి మండలం, ఎర్రమటంలో స్థలం గుర్తించి బిఎస్ఎన్ఎల్ వారికి అందజేశారని, నాగలూటి, పెచ్చెరువు ప్రాంతాల్లో ఎయిర్టెల్ వారు ఏర్పాటు చేసేందుకు అంగీకరించారని తగు చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓను కలెక్టర్ ఆదేశించారు.డా జుగా (ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్) పథకం క్రింద ఆత్మకూరు మండలంలోని బైర్లూటిగూడెం, రాళ్ల కొత్తూరు గ్రామాలు, బనగానపల్లె మండలం గులమాలియాబాద్ తాండాలలో గుర్తించిన 18 మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు.సివిల్ సప్లైస్ కు సంబంధించి ఇంకా 166 గ్యాస్ కనెక్షన్లు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని దీపం పథకం క్రింద అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్ఓను ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి ప్రకృతి వ్యవసాయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని తద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా లబ్ధిదారుల అర్హత మేరకు పశుసంపదను మంజూరు చేయడంతో పాటు పశుగ్రాసాన్ని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక, డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు ఏర్పాటు చేసి వాటిలో మెడిసినల్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా చెంచుల్లో నైపుణ్యాన్ని అభివ ృద్ధి చేయడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నైపుణ్య అభివ ృద్ధి అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# అంబేద్కర్ ప్రతిభ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ కు ఘన సన్మానం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 .పల్లె వెలుగు :నంద్యాల జిల్లా, పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో మంగళవారము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు ప్రజాశ్రేయస్సుకై క ృషి చేసిన సామాజిక వేత్త మరియు రవీంద్ర హై స్కూలు కరస్పాండెంట్ అయిన ఎం.జి.వి రవీంద్రనాథ్ కి మరియు ప్రిన్సిపల్ మాధవీలతకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్( ఎస్ పి ఎల్ టి ఓ) వారి ఆధ్వర్యంలో అసెంబ్లీ హాల్, ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు లో అవార్డుల ప్రధానోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఇందులో భాగంగా ప్రజా శ్రేయస్సుకై విశేష క ృషిచేసిన రాయలసీమ వాస్తవ్యులు బాల అకాడమీ డైరెక్టర్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డులను కె.ఎస్. లక్ష్మణ రావు నిర్వహణలో ముఖ్య అతిథులు,విశిష్ట అతిథుల సమక్షంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ప్రతిభ అవార్డు 2025 ప్రదానం చేయటం జరిగినది.ఈ సందర్భముగా పాఠశాల ఉపాధ్యాయుల బ ృందం కలిసి అవార్డు గ్రహీత అయిన రవీంద్రనాథ్,మాధవీలత ని సన్మానిం%శీ%చడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల పూర్వవిద్యార్థి యస్. రంషీయా ఈ సంవత్సరంలో జరిగిన (2024-25) ఇంటర్మీడి యట్ పరీక్షల్లో ప్రథమ సంవత్సరంలో బై.పి.సి విభాగంలో 433/440 మార్కులు సాధించడము జరిగినది. ఈ సందరరేగా తమ పాఠశాల విద్యార్థిని పాఠశాల యాజమాన్యము మరియు ఉపాధ్యాయులు కలిసి సన్మానించి అభినందించడము జరిగినది.



# పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ్ పక్వాడ లక్ష్యం









**పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి**

**జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య**

కర్నూలు పల్లె వెలుగు ..పిల్లలు, మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ్ పక్వాడ లక్ష్యం అని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య తెలిపారు.. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమని నిర్వహించారు.. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు మరియు ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు వారి ఆరోగ్యం పట్ల మహిళల్ని శ్రద్ధ, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సరైన చర్యలు గురించి అవగాహన కల్పించడమే పోషణ పక్వాడ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు... జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు.. గర్భిణులు రక్తహీనతకి గురి కాకుండా అవసరమైతే ఐరన్ ఫోలిక్ యాసిడ్ ను సప్లిమెంట్ గా తీసుకోవాలన్నారు. అదే విధంగా ట్రైమెస్టర్ లో తీసుకోవాల్సిన ఇంజెక్షన్లు సరైన సమయానికి వేయించుకోవాలన్నారు.. డెలివరీ అయిన తర్వాత 3 నెలల వరకు పిల్లలకు తల్లి పాలు ఇవ్వాలని, సంవత్సరం లోపల ఉండే పిల్లలకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు... 3 ఏళ్ల పాటు పిల్లల గురించి వారికి ఇవ్వాల్సిన న్యూట్రీషన్ గురించి అవగాహన ఉండాలన్నారు.. పిల్లలకు జంక్ ఫుడ్ లాంటివి అలవాటు చేయకుండా చిరుధాన్యాల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం చేసి పిల్లలకి పెట్టాలన్నారు... రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు పోషన్ ట్రాకర్ ద్వారా టేక్ హోమ్ రేషన్ కిట్లను కూడా ఉన్నారన్నారు..

0 నుండి 5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు చాలామందికి బర్త్ సర్టిఫికెట్లు లేవని, ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ శాఖ సమన్వయంతో కలిసి పనిచేసి బర్త్ సర్టిఫికెట్ లేని పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ లు ఇప్పించే విషయంలో ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు... అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ కి వచ్చే పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ ఉందో లేదో వెరిఫై చేయాలన్నారు.. అదే విధంగా గర్భిణుల రిజిస్ట్రేషన్ పోర్టల్ లో రిజిస్టర్ అయిన వారికి సర్టిఫికెట్ అందిందో లేదో కూడా వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు... ఉమెన్ అండ్ చైల్డ్ వెలేఫేర్ ఆర్డిడి రోహిణి మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలని శక్తి వంతులుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . పిల్లలకు చక్కెర , మైదాపిండి , చాక్లెట్ లు లేని మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వారు ఒబిసిటీ కి చేరుకోకుండా చర్యలు తీసుకోవాలని తద్వారా వారిని శక్తివంతులుగా తయారు అవతారన్నారు. గర్భిణులు ఆహార నియమాలను పాటిస్తూ అంగన్వాడీ కేంద్ర ఆహారాన్ని తీసుకోవాలని , తగిన వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. ఐ సి డి ఎస్ పిడి నిర్మల మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖు నుండి 22 తేదీ వరకు జరుగుతున్న పక్షం రోజుల పోషణ్ పక్వాడ అవగాహన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు తమ ఆరోగ్యం కొరకు ప్రభుత్వం చేస్తున్న సౌకర్యాలు, సూచనలు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గర్భిణీ నుండి రెండు సంవత్సరాల శిశువు ఆయ్యేంతవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల సంరక్షణ చేయాలని అవసరమైన వైద్య సలహాలు తీసుకోవాలని మరియు పిల్లల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని సూచించారు. డీఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు , బాలింతలు సరైన అవగాహన లేక అనారోగ్యాల పాలవుతున్నారని వారు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ పై డిఆర్డిఏ సిబ్బంది అవగాహన కల్పిస్తారని దానిని వినియోగించుకుని గర్భిణులు, బాలింతలు ప్రక ృతి వ్యవసాయం ద్వారా వారికి కావలసిన రసాయనాలు లేని పోషక ఆహారాన్ని పండించుకోవాలని తెలిపారు. డిఎంహెచ్ఓ. శాంతి కళ మాట్లాడుతూ గర్భిణులు మరియు బాలింతలు కు కావలసిన ఐరన్ సప్లిమెంట్లు, టీకాలు, మందులు, ఆరోగ్య సూచనలు ఆశా వర్కర్లు , ఏఎన్ఎం ల ద్వారా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతను తెలుసుకొని పిల్లలకు 6 నెలల దాకా తల్లిపాలు తప్పక ఇవ్వాలని సూచించారు. వెయ్యి రోజులు వరకు పిల్లలను వారి పెరుగు దల ను నిశితంగా గమనించాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని కోరారు. అంతకుముందు మిల్లెట్ లతో తయారు చేసిన పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శన స్టాల్స్ ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు..... అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాలను నిర్వహించారు...కార్యక్రమంలో డిఆర్ఓ. సి.వెంకట నారాయణమ్మ, సిడిపిఓ లు పాల్గొన్నారు...

# తుపాకుల.రమేష్ కు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ప్రధానం.









పాములపాడు ఏప్రిల్ 15 పల్లె వెలుగు :-పాములపాడు మండలంలోని, లింగాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తుపాకుల.రమేష్ కు పత్రికా రంగానికి విశేష క ృషి చేస్తున్నందుకు, ఆయన సేవలను గుర్తించి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి.అంకన్న, నల్లమల.అబ్రహం, సామాజికవేత్తలు కలిసి తాలూకా కప్పి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందరరేగా అవార్డు గ్రహీత తుపాకుల.రమేష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బహుజన సంఘాల నాయకులు నాకు ఈ అవార్డును ఇవ్వడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. 2021 సంవత్సరంలో దేశ పోరాటం తెలుగు దినపత్రిక ను ఒక ఎడిటర్ గా, సీఈఓ గా కర్నూలులో ప్రారంభించడం జరిగిందన్నారు. మా పత్రిక విలేఖరుల సహకారంతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో, ప్రభుత్వ అధికారుల సహకారంతో, ఎన్జీవోల సహకారంతో బాగా కష్టపడి అభివ ృద్ధి పథంలో దేశ పోరాటం తెలుగు దినపత్రికను నడిపించి, ఒక 20 మంది విలేఖరులకు స్వయం ఉపాధిని కల్పించడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్రానికి ముందు నుండి నేటి వరకు ప్రతి మారుమూల గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని జాతీయ, అంతర్జాతీయ వార్తల సమాచారం అందరికీ చేరవేయడంలో కీలక పాత్ర పత్రిక రంగానిదే అన్నారు. కుల,మతాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు సమస్యకు పరిష్కారం చూపేవి, పేద,ధనిక ఎవరికి అన్యాయం జరిగిన కూడా నిరభయంగా వార్తలు రాసేదే ఈ దినపత్రికలో ఉన్నారు. సమాజ సేవకులు, సామాజిక వేత్తలు, వ్యాపారవేత్తల,రాజకీయ నాయకులు, గాయకులు, రచయితలు, కవుల, కళాకారుల, శాస్త్రవేత్తల, విద్యావేత్తల, మేధావుల, మరియు ప్రతి ఒక్కరి అభివ ృద్ధికి పూల బాటలు వేసేవే ఈ వార్త దినపత్రికలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు %ఁ% సజ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్.షరాఫ్దీన్ అలీ, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# 'పురమిత్ర' ద్వారా పౌరులకు సులువుగా ప్రభుత్వ సేవలు

**ప్రతి ఒక్కరూ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి**

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు పల్లె వెలుగు ... రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు సులువుగా ప్రభుత్వ సేవలు అందించేందుకు రూపొందించిన 'పురమిత్ర' యాప్ను నగరంలో ప్రతి పౌరుడు డౌన్లోడ్ చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సమస్యల ఫిర్యాదులు, వివిధ రకాల పన్నుల చెల్లింపులు వంటి అనేక రకాల సేవలను పౌరులు తమ మొబైల్ నుండే సులువుగా పొందవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ను సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 9552300009 ఈ నెంబర్ ద్వారా వాట్సాప్లో పలు రకాల సేవలు పొందవచ్చని కమిషనర్ వెల్లడించారు. పన్ను చెల్లింపులు, ఫిర్యాదులు, దరఖాస్తులు, పరిశుభ్రత, ప్రజారోగ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, పట్టణ పేదరిక నిర్మూలన, ఇంజినీరింగ్, వీధి దీపాలు, రెవెన్యూ (పన్నులు, లీజులు) వంటి సేవల కోసం కార్యాలయాల చుట్టూ పౌరులు తిరగాల్సిన అవసరం ఇక లేదని, తమ మొబైల్లోనే నిర్దిష్ట సమయంలోపు సమస్యకు పరిష్కారం పొందగలరని కమిషనర్ స్పష్టం చేశారు.

# ఉపాధి కూలీలకుపెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**-ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం.**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 12 వారాలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని జిల్లాలో ఉపాధి కూలీలందరికీ పనులు కల్పించాలని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి కూలీలు ధర్నా నిర్వహించారు.ఈ సందరరేగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శివ నాగరాణి జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ బడ్జెట్లో నిధులు తగ్గించారని ఉపాధి కూలీలకు జిల్లా వ్యాప్తంగా 12 వారాలుగా వేతనాలు చెల్లించలేదని ఆరోపించారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వారం వారం క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించాలని పని ప్రదేశాలలో మెడికల్ చెట్లు నీడ వసతి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని చట్టం చెబుతున్న అధికారులు మాత్రం అమలు చేయడం లేదని ఆరోపించారు ఉపాధి హామీ పథకంలో అధికార పార్టీ నాయకుల పెత్తనం పెరిగిందని ఉపాధి కూలీలు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్న మేట్లను తొలగించి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారినే ఏపీవోలు మేట్లుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు కొన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు పనులు అడుగుతున్న అధికారులు పనులు కల్పించడం లేదని ఆరోపించారు ప్రమాదాలకు గురైనటువంటి ఉపాధి కూలీలకు ఎలాంటి మెడికల్ ఖర్చులు చెల్లించడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా వెడ్డింగ్ లో ఉన్న ఉపాధి వేతనాలను వెంటనే చెల్లించాలని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలకు వారం వారం బిల్లులు సక్రమంగా చెల్లించాలని రోజు వేతనం 600 రూపాయలకు పెంచి 200 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ పథకంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు సంఘీభావం తెలిపారు కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ స్వాములు ఎస్ బాలయ్య ఈశ్వరమ్మ ఫకీర్ సాహెబ్ రాములమ్మ క ృష్ణ వెంకటేశ్వర్లు కోటకొండ భాష మద్దిలేటి కరీం వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

### -జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు ):జిల్లాలో వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందఠరేగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ మొదటి విడతలో 26,785 మంది వయోజన నిరక్షరాస్యులలో 23,861 మంది అక్షరాసులుగా తీర్చిదిద్ది.. పరీక్షలు నిర్వహించగా 23,224 మంది ఉత్తీరు?లయ్యారని తెలిపారు. రెండవ విడతలో 30,443 వయోజన నిరక్షరాస్యులను అక్షరాలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో స్వయం స్వయం సహాయక సంఘాల పరిధిలోని వయోజనులను అక్షరాసులుగా చేసేందుకు విద్యనభ్యసించిన గ్రూప్ లీడర్లను గుర్తించి నియమించాలని డిఆర్డిఏ పిడిని సూచించారు.వయోజన విద్య ఉపసంచాలకులు చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బ ృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంట సహాయకులు, వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై ద ృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.



కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని ... సంబంధిత వ్యక్తులు సంతకం పెట్టేలా, చదవగలిగేలా విద్యను బోధించాలని తెలిపారు. రెండవ విడత ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై ద ృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు 200 గంటల వ్యవధిలో రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను డిఆర్ఓ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమిఉల్లా, డిఎల్డిఓ శివారెడ్డి, మెప్మా మేనేజర్ రాములు, డీఈఓ జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలలో అప్రమత్తత అవసరం : తాసిల్దార్ పుష్ప కుమారి.

### ఆపదలో చేసే చిన్న సహాయమే పెద్ద ఓదార్పు : ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప.

శిరివెళ్ల పల్లె వెలుగు ప్రక ృతి వైపరీత్యాలు ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు గ్రామ వార్డు స్థాయి నుండి మండల స్థాయి అధికారులు అప్రమత్తత కలిగి ఉండాలని తాసిల్దార్ పుష్పకుమారి ఆదేశించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ప్రక ృతి వైపరీత్యాల పట్ల అధికారులు ఎలా స్పందించాలన్న అవగాహన కార్యక్రమం ఆర్ఐ సీ రాఘవేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. వరదలు ఆగ్నిప్రమాదాలు తుపానులు పెనుగాలులు విద్యుత్ ప్రమాదాలు పురాతన భవనాలు గ ృహాలు కూలిపోయే ప్రమాదాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు విలువైన సూచనలు సలహాలు అందించారు. ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప మాట్లాడుతూ వరదలు అధికమై పూరి గుడిసెలు కూలిపోయి ఇళ్లల్లోకి నీరు ప్రవేశించి చెరువుగట్టు తెగి అనేక నష్టాలను చెవి చూసినప్పుడు బాధిత ప్రజలను ఆదుకునేందుకు ముందు వరుసలో రెవెన్యూ శాఖ ఉంటుందని గ్రామ రెవెన్యూ శాఖ సిబ్బందితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇతర





శాఖల అధికారులతో సంయుక్తంగా అప్రమత్తంగా ఉంటూ అధికారులకు తక్షణ సమాచారం అందించి బాధితుల పక్షాన నిలబడి వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు పునరావాస సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఎంపిడిఒ సూచించారు. ఆపదలో అండగా నిలబడి తగినంత సహాయ సహకారాలు అందిస్తే చిన్నపాటి ఓదార్పే వారికి కొండంత ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని అన్నారు.విద్యుత్ శాఖ ఏఈ ఎం.నాగరాజు మాట్లాడుతూ పెనుగాలులు బీభత్సం స ృష్టించినప్పుడు విద్యుత్ స్తంభాలు నేలకు ఒరగడం జరుగుతుందని అలాగే ఎడతెరిపి లేని వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ స్తంభాలకు మరియు చెట్లు వాలి ఉంటాయని తదితర సందఠాలేలో విద్యుత్ శాఖకు సమాచారం అందించి విద్యుత్ ప్రమాదానికి ఎవరు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేసి సహకరించాలని గ్రామస్థాయి అధికారులకు తెలిపారు. ప్రస్తుతం వేసవి సెలవులలో విద్యార్థినీ విద్యార్థులు చెరువుగట్లకు వ్యవసాయ భావుల వద్దకు వెళ్లకుండా గ్రామంలో అవగాహన కల్పిం చాలని తాసిల్దార్ పేర్కొన్నారు. మట్టి మిద్దెలు పురాతన భవనాలలో నివసించే వారిని సురక్షిత నివాసాలకు తరలించాలని గ ృహ నిర్మాణ శాఖ ఏఈ కె ఎస్ఎన్ భాష పేర్కొన్నారు. తీవ్రమైణ ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగకుండా. కొన్ని రకాల వైపరీత్యాలను ఎదుర్కొనడానికి ఒక్కరిలో చైతన్యం అవసరం అన్నారు. పునరావాస పనులు, ప్రథమ చికిత్స, ఆహారం, బట్టలు, మందులు, రక్షణ చర్యలు, ఆశ్రయం, మొదలైన అంశాల గురించి ప్రజలకు తగినంత అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్. డి శ్రీనివాసుల శర్మ,గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ గుర్రాల రవి కృష్ణకు ప్రభుత్వ రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం

### -రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపికైన ముగ్గురిలో డాక్టర్ రవి కృష్ణ ఒకరు
### -ప్రశంసా పత్రం, లక్ష నగదు బహుమతి
### -బుధవారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కార ప్రదానం

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు ):కందుకూరి వీరేశలింగం 177వ జయంతి, ఏప్రిల్ 16 వ తేదీన తెలుగు నాటక రంగ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కందుకూరి రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలను మంగళవారం విజయవాడలో ప్రకటించింది.రాష్ట్రస్థాయి పురస్కారానికి ముగ్గురిని ఎంపిక చేయగా అందులో నంద్యాలకు చెందిన డాక్టర్ గుర్రాల రవిక ృష? ఒకరు. ప్రశంసా పత్రం, లక్ష రూపాయల నగదు బహుమతితో రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ ,నాటక రంగ అభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి పురస్కారాలతో పాటు, 107 మందికి పదివేల రూపాయల జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలను కూడా అందజేయనున్నారు.డాక్టర్ గుర్రాల రవిక ృష? 2000 సంవత్సరంలో నంద్యాలలో కళారాధన సాంస్క ృతిక సంస్థ స్థాపించి గత 25 సంవత్సరాలుగా కళా, నాటక రంగాలకు చేసిన విశిష్ట సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవార్డు కమిటీ ఎంపిక చేసింది. డాక్టర్ రవి క ృష? గతంలో 2017లో ఉగాది తెలుగు తల్లి పురస్కారం, 2018లో కళా రత్న హంస పురస్కారం అందుకోవడం జరిగింది.కథ, నాటక రచయితగా శకలాలు కథా సంపుటి, రాయలసీమ ఫ్యాక్షనిజం నిజస్వరూపం బహిర్గతం చేసిన కబంధహస్తాలు,యువత సామాజిక బాధ్యతను గుర్తు చేసే అంకురం సాంఘిక నాటకాలు డాక్టర్ రవి క ృష? రచించడమే కాకుండా,దర్శకుడిగా, ప్రయోక్తగా, రూపకర్తగా వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర, సుమంగళి భవ రావణ ధాన్యమాలి, మ ృత సంజీవని వంటి పద్య పౌరాణిక నాటకాలు,వామనవ ృక్షం,ఇక్కడ కాసేపు ఆగుదాం, పత్ర హరితం, ఒంటి స్తంభం మేడ, దోసిట్లో సముద్రం, నాలుగు వేళ్ళు నా వైపే,బానిస మొదలైన సాంఘిక నాటకాలు, రాష్ట్ర ప్రభుత్వ నంది నాటక పోటీలలో బాలల నాటక విభాగంలో వరుసగా ఏడు సంవత్సరాలు మనకెందుకులే, జయ జయ జయహే, నిమజ్జనం, ఆకలి, అపురూపం, సీతాకోకచిలుక, భళా డింగరి నాటికలను ప్రదర్శించారు. వరుసగా ఏడు సంవత్సరాలు నంది నాటక పోటీల్లో బాలల విభాగంలో నాటికలు ప్రదర్శించి నంది పురస్కారాలను అందుకున్న ఏకైక సంస్థ నంద్యాల కళారాధన.

రెండు బంగారు నందులు నాలుగు వెండి నందులు, ఒక కాంస్య నంది డాక్టర్ రవి క ృష? రూపొందించిన నాటకాలకు ఉత్తమ ప్రదర్శన బహుమతులుగా అందుకోవడమే కాకుండా, ఉత్తమ దర్శకుడిగా కాంస్య నంది అవార్డు అందుకున్నారు.డాక్టర్ రవికిష? ఆధ్వర్యంలో కళారాధన పద్య పౌరాణిక నాటకాలు, సాంఘిక నాటకాలు, బాలల నాటికలు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలలో, కువైట్ లో దాదాపు 500 ప్రదర్శనలు ఇచ్చి 100 కు పైగా బహుమతులను వివిధ పరిషత్తు నాటక పోటీలలో అందుకోవడం జరిగింది.డాక్టర్ రవి క ృష? నటుడిగా వామనవ ృక్షం, కబంధహస్తాలు, అంకురం నాటకాలలో ప్రధాన పాత్రల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చారు. నంద్యాలలో నంది నాటక ఉత్సవాలను



రెండుసార్లు ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర వహించడమే కాకుండా, కళావైభవం, నంద్యాల ఉత్సవాల పేరిట రాష్ట్ర స్థాయి నాటకోత్సవలను అనేకసార్లు నంద్యాలలో నిర్వహించారు. నంద్యాల కళా రంగ వైభవాన్ని రాష్ట్రంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లడంలో విశేష క ృషి చేసిన డాక్టర్ రవి క ృష?కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పురస్కారం రావడం పట్ల ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు ,నాటక విభాగ కార్యదర్శి, కళా రత్న పురస్కార గ్రహీత ఎస్ అర్ ఎస్ ప్రసాద్, రామక ృష? విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, లయన్స్ క్లబ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ కౌన్సిల్ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, లయన్స్ క్లబ్, కళారాధన సభ్యులు, ఐఎంఏ వైద్యులు హర్షం ప్రకటించి డాక్టర్ రవి క ృష?కు అభినందనలు తెలిపారు.

# నూతన సీఐ దస్తగిరి బాబును పూలమాలతో సత్కరించిన మహాదేవపురం టిడిపి ఇన్చార్జ్ వి మహేష్

### ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ప్రజలల్లో అమలు చేయండి. వి. మహేష్

సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన దస్తగిరి బాబును మహాదేవపురం టిడిపి ఇన్చార్జ్ పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా తోడుండి ప్రజల శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని సమస్యాత్మక



గ్రామాల్లో గస్తి నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటు ఇవ్వకుండా ప్రజల సంరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించాలని ఆయన తెలుపుతూ తమ వంతు కూడా సహాయ సహకారాలు పోలీస్ శాఖ వారికి అన్నివేళలా సహకరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపురం టిడిపి నాయకులు జిల్లా పరిషత్ స్కూల్ చైర్మన్ షేక్ మాలి భాష. రేచర్ల శంకర్. డి చిన్న. షేక్ అబ్దుల్. గాలి విక్టర్. గోరా దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# మే 2న అమరావతికి ప్రధాని మోదీ



పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రధాని మోదీ ఏపి పర్యటన ఖరారైంది. ప్రధాని మోడీ మే రెండో తేదిన అమరావతికి రానున్నారు. ఈ సందర్భంగా అమరావతి పునర్ నిర్మాణ పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటన వివరాలను ప్రధాన మంత్రి కార్యాలయం విడుదల చేసింది. కాగా అమరావతిలో 41 వేల కోట్ల రూపాయిలతో చేపట్టనున్న నిర్మాణ పనులను ఆయన లాంఛనంగా ఆరంభించనున్నారు. ఇప్పటికే ఈ నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లను కూడా ఏపి ప్రభుత్వ ఖరారు చేసింది. అలాగే ఈ పునర్ నిర్మాణ పనులకు కేంద్రం 15 వేల కోట్ల రూపాయిలు ప్రపంచ బ్యాంక్ నుంచి రుణం ఇచ్చింది. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా తన వాటాగా మరో రూ.3 వేల కోట్లు విడుదల కూడా చేసింది. దీంతో దశల వారీగా నిర్మాణాలను చేపట్టనుంది.

## ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఏ పి ఎస్ ఎస్ డి సి ఎల్ చైర్మన్ సుబ్బారెడ్డి

డోన్, పల్లె వెలుగు ఏప్రిల్15 మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావేదిక" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందఠరేగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర , కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్ ప్రజావేదిక కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు.



## ఏపి కేబినెట్ సమావేశంలో ఆమోదించిన నిర్ణయాలు

నంద్యాల రూరల్, ఎప్రిల్ 15 పల్లె వెలుగు సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర?యాలు తీసుకున్నారు.

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్ కు అప్పగించాలని నిర?యించింది.

స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర?యించింది.విశాఖలోని ఐటీహిల్ -3 పైన టీసీఎస్కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర?యం.ఉరుస క్లస్టర్ కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపు.బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్ కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం.30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం.

## వచ్చే నెల 12 నుంచి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

నంద్యాల రూరల్, ఎప్రిల్ 15 పల్లె వెలుగు ): అమరావతి :మే 12 నుంచి 20వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్ష తేదీలను కూడా విడుదల చేసింది కూటమి సర్కార్, ఈరోజు నుంచి ఫీజులు చెల్లించవచ్చు. 22వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఈ పరీక్షలను ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 12 వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. త్వరలో సబ్జెక్టుల వారీగా షెడ్యూల్ అందుబాటులోకి రానుంది. ఇంటర్ ఫస్టియర్ 70 శాతం మంది ఉత్తీర?త నమోదు కాగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ 83 శాతం మంది ఉత్తీరు?లయ్యారు. ఇంటర్ ఫలితాలు విడుదల ఏపీ ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్ 70 శాతం మంది ఉత్తీర?త నమోదు కాగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ 83 శాతం మంది ఉత్తీరు?లయ్యారు. ఇంటర్ సెకండియర్ పరీక్షా ఫలితాల్లో కృషా? జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉంది. అల్లూరి, అనకాపల్లి జిల్లాలు 73 శాతం ఉత్తీర?తతో చివరి స్థానంలో నిలిచాయి. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు దాదాపు 10,58,892 మంది విద్యార్థులు హాజరయ్యారు. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా ఏప్రిల్ 12న ఫలితాలను విడుదల చేయడం గమనార్హం.

## ప్రతిభ చాటిన సంజో విద్యార్థులు జోనాథన్, సూసన్ గ్రేస్

పల్లె వెలుగు ఏప్రిల్ 15 డోన్ పట్టణానికి చెందిన కొండెపోగు ఇసాక్ మరియు ఎస్తేరు రాణి ల కుమారుడు కొండేపోగు జోనాథన్ 14 సం.లు సాన్జో పాఠశాలలో తొమ్మిదవ తరగతి మరియు కొండేపోగు సూసన్ గ్రేస్ 11 సం. లు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన పట్టణంలోని సాంజో పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నారు. హాలేల్ మ్యూజిక్ స్కూల్ విజయవాడ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి వేణుగోపాల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 2024 లో కీబోర్డ్ వాయిస్తూ ఇన్స్టాగ్రామ్ లో 1046 మంది అప్లోడ్ చేస్తూ రికార్డ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఎవ్వరు ఇలాంటి రికార్డ్ చేయలేదు. దీన్ని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వారు గుర్తించడం జరిగింది. అందుకుగాను ఏప్రిల్ 14 2025 న హైదరాబాదులో గిన్నిస్ రికార్డ్ వారు పాల్గొన్న విద్యార్థులందరికీ అగస్టిన్ దండింగి వేణుగోపాల్ వారి చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెడల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రదర్ అనిల్ కుమార్ , సుజాత రాయ్, ఆనంద్ రాజేంద్రన్ , ముఖ్య అతిథులు పాల్గొన్నారు.



# కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోండి

**కేసు నమోదు కాబడిన వ్యక్తుల పైన జిల్లా అధికారులకు ప్రేమయేలా? ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా - జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవటి కంటి నాగరాజు డిమాండ్**

కొండాపురం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 15 కొండాపురం మండలంలోని పునరావాస కాలిని చోటుపల్లె గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ని ఆరోపణలు,కేసులు నమోదు కాబడిన వ్యక్తి అయినా ప్రిన్సిపాల్ క్రిష?వేణి గారిని కొనసాగింపు చేయడం ఆమె పై వచ్చిన ఆరోపణల్లో తీసుకునే చర్యలలో జాప్యం జిల్లా అధికారులు ఎందుకు చేస్తున్నారని %ఖాఖీ×% జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవటి కంటి నాగరాజు తెలిపారు.కడపలో లో స్థానిక కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ గత ఏడాది కాలంలో కొండాపురం లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ భర్త గుడిమెట్ల ఓంకార్ అక్కడి సిబ్బంది పై లైంగిక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నిజ నిర్ధారణలో వాస్తవమని తెలిసి ప్రిన్సిపాల్,ఆమె భర్త పై పోలీసులు కేసు నమోదు చేశారని అన్నారు.అది పత్రికలలో కూడా వచ్చిందని తెలియజేశారు.అయిన ఒక ప్రిన్సిపాల్ పైన కేసు నమోదు కాబడిన వ్యక్తి నీ ఇంకా ఆ గురుకుల పాఠశాలలో కొనసాగించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఏదైనా డిపార్ట్మెంట్లో లైంగిక ఆరోపణలు వస్తే అక్కడనుండి తక్షణమే బదిలీ చేస్తారు కానీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎన్ని తప్పులు చేసిన తప్పు చేసిన వ్యక్తులను జిల్లా స్థాయి అధికారులు వేనకేసుకొని రావడం చాలా ఇద్దూరం కనుక బయట ప్రజలలో అనేక అనుమానాలకు కూడా తావిస్తుంది అన్నారు.ఇప్పటికీ ప్రిన్సిపాల్ భర్త గురుకుల పాఠశాలలో క్వార్టర్స్ లో విద్యార్థినుల కలిగిన హాస్టల్ లో కొనసాగించడం దారుణం అని అన్నారు.గతంలో ఆ గురుకుల పాఠశాలలో పాముకాటు సంఘటనలు కూడా జరిగాయని అన్నారు.వరుస ఆరోపణలు,సంఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు ఆమె పై చర్యలు తీసుకోవడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారని ఈ సందర్భగా ప్రశ్నించారు కనీసం ఆ పాఠశాల నుండి కూడా తప్పించకుండ కొనసాగిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా కొండాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గారు తనకి ఇష్టమైన వ్యక్తులను వార్డెన్ గా



నియమించుకొని తన చేతివాటం ఉపయోగించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు ఈ విషయాన్ని కూడా గతంలో ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ ఉన్నతాధికారులు కొండాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గారి దగ్గర ముడుపులు తీసుకుని వారిని బదిలీ చేయడానికి జంకుతున్నారు కనుక గతంలో కూడా ఈమె ఎక్కడ పని చేసినా తప్పుడు ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయ్ వారి పైన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల అధికారులు కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకొని పాఠశాల నుంచి తక్షణమే తప్పించాలని లేకుంటే %ఖాఖీ×% ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చదువు ఎంతో ముఖ్యం



**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 15,పల్లె వెలుగు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చదువు ఎంతో ముఖ్యమని, ఉల్లాస్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ కమిటీ సమావేశాన్ని సంబంధిత కమిటీ మెంబర్లతో నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉల్లాస్ పథకం ప్రధానంగా పెద్దలతో సహా అధికారిక పాఠశాల విద్యను కోల్పోయిన ప్రతి ఒక్కరికి విద్యా అవకాశాలను అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తిని అక్షరాస్యత వెలుగుతో సాధికారపరచడమేనని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలోని 21,628 మంది స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులను లక్ష్యంగా చేసుకొని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థలు పూర్తిస్థాయిలో మిళితం కావాలని ఆదేశించారు. మే ఐదో తేదీ నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు ఒక గంట పాటు విద్యను నేర్పించడం జరుగుతుందని అన్నారు. దీనిలో ఫంక్షనల్, డిజిటల్, ఫైనాన్షియల్ విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి మార్చి వరకు మన జిల్లాలో ఉల్లాస కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి 3,895 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. మండలాల వారిగా అక్షరాస్యత లక్ష్యాలను నిర్దేశించి అంగన్వాడి భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. మండల స్థాయిలో కమిటీలకు తగు సూచనలను అందజేయాలని తెలిపారు. విఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీరు టీచర్లు ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునే వారి పేర్లను నమోదు చేయాలని సూచించారు. సభ్యులు ఉల్లాస్ తరగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి శిక్షకులకు



సూచనలు, సలహాలను అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జి.సిహెచ్.ప్రభాకర్, కమిటీ సభ్యులు డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మెప్మా ఏవో జి. హెప్సిబా, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, డీఈవో ఆఫీస్ ఏడి సత్యనారాయణ, జడ్పీ సూపరింటెండెంట్ బి వి ఎస్ వి శర్మ, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ కార్యాలయం సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురంలో గంగమ్మ జాతర

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే**



బనగానపల్లె ఏప్రిల్ 15 పల్లె వెలుగు అవుకు మండలం కోనాపురం గ్రామంలో మంగళవారం గంగమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఉమ్మడి చిన్న కృషా?రెడ్డి ఆహ్వానం మేరకు గ్రామానికి వెల్లిన ఆయనకు వైసిపి నాయకులు నుండి ఘనస్వాగతం లభించింది అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండలం వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి గంగమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.

## డా బి.ఆర్.అంబేద్కర్ జయంతి రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలకు సహకరించిన అందరికీ ధన్యవాదములు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15 ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవ సభకు, మరియు భారత రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా జరుగుటకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు,ప్రజాస్వామిక వాదులకు, అధికారులకు, పోలీస్ శాఖ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు భారీగా తరలివచ్చిన దళిత, గిరిజన, బహుజనులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## అమ్మవారి ఆలయ అభివృద్ధికి చందాకానుక



బనగానపల్లె ఏప్రిల్ 15 పల్లె వెలుగు చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందవరం ఆలయ అభివృద్ధి కి నందవరం గ్రామ వాస్తవ్యులు నడిపెన్న గారి తిమ్మయ్య కుమారుడు నడిపెన్న గారి పెద్ద బాల సుబ్బరాయుడు పుల్లమ్మ గార్లు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు మంగళవారం రూ.1,01,116 చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

## మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లను అడ్డుకుందాం సీఐటీయూ.



పల్లె వెలుగు వెలుగోడు : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా జరిపి మేడే సూర్తితో పెట్టుబడిదారీ విధానాలను అడ్డుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం సిఐటియు వెలుగోడు మండల అధ్యక్షులు నాగమోహన్ సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు మహమ్మద్ రఫీ కోరారు. వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలు హక్కులు పూర్తిగా సారం తీసేసి సారం లేని నాలుగు లేబర్ కోడ్లను కార్మిక వర్గంపై రుద్దాలని బిజెపి మోడీ ప్రభుత్వం ఆరాటపడుతున్నది. ఈ లేబర్ కోడులు అమల్లోకి వస్తే సంఘం పెట్టుకొని కార్మికులు సమ్మె చేస్తే జీతాలు కట్ చేస్తారు ఎస్మా ప్రయోగించి నాయకులను జైల్లాలో పెడతారు ఉన్న హక్కులన్నీ పోతాయి. అందుకే ఎనిమిది గంటల పని నిలబెట్టుకోవడం కోసం లేబర్ కొడ్లు అమలు కాకుండా అడ్డుకోవడం మరో సవాల్ ఈ రెండు సవాళ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం యావత్తు మేడే రోజున ప్రతిన బూనాలని మనిషి మనిషిగా బ్రతకాలంటే ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి 8 గంటల దినచర్య ఉండాలి ఎనిమిది గంటలకంటే అదనంగా పనిచేసిన పనిలో నాణ్యత ఉండదు స్థిరమైన పనితీరు కనబరచాలంటే మానసిక ఆరోగ్యం విశ్రాంతి అవసరం ఇది సైన్స్ కానీ పెట్టుబడిదారులు అత్యధిక లాభాలు గడించే ఉద్దేశంతో నిరుద్యోగాన్ని అవకాశంగా తీసుకొని ఇప్పటికే అనేక రంగాల్లో 12 గంటల పని అమలు చేస్తున్నారు పెట్టుబడిదారులు ఎక్కడ తక్కువ ఆదాయం ఉంటే అక్కడ నుంచి కార్మికుల వలసలు ప్రోత్సహిస్తున్నారు పట్టణాల్లో కార్మికులకు పోటీ పెరిగి బేరా సారాలు అడిగే శక్తి కోల్పోతున్నారు శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి పెరిగింది తక్కువ పనిగంటలు చేసిన ఉత్పత్తి అనేక రెట్లు పెరిగింది. అందుకే అంతర్జాతీయ కార్మిక సంస్థ రోజుకు 7 గంటల చొప్పున వారంలో ఐదు రోజులు మాత్రమే పని చేయాలని తీర్మానించింది. కానీ పెట్టుబడిదారులు లాభాపేక్షతో ఎక్కడ అమలు చేయడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు ఆదాని అంబానీలకు అనుకూల ప్రభుత్వాలు. లేబర్ కోడ్స్ పై యావత్తు కార్మిక వర్గం బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న పెట్టుబడిదారుల సేవలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం కష్టాలు పట్టడం లేదు. కార్మిక సంక్షేమం కంటే బిజెపి ప్రభుత్వానికి పెట్టుబడి దారుల సంక్షేమమే ముఖ్యం అని వారి సంక్షేమం కోసమే పాలన చేస్తున్నారు. అందులో భాగంగానే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్దాక్షిణ్యంగా రద్దు చేస్తూ పెట్టుబడిదారుల సేవలో ఈ ప్రభుత్వం ఉంది. కాబట్టి యావత్ కార్మిక వర్గం మేడే సూర్తితో ఎనిమిది గంటల పని విధానం కొరకు నాలుగు లేబర్ కోడ్ల రద్దుకు పోరాటం చేయాలని అందుకు బలమైన ఉద్యమాలతో బిజెపి అనుసరిస్తున్న పెట్టుబడిదారీ విధానాలను అడ్డుకోవాలని నేడు 140 సంవత్సరాల తర్వాత ఎల్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం రోజుకు 15 గంటలు పని చేయాలని ఆదివారం ఇంట్లో పెళ్ళాలతో తో కబురు చెప్పుకోవాలా కాబట్టి ఆదివారం కూడా పనులు చేయాలని కార్మికులను వెటకారం చేస్తూ మాట్లాడుతున్నాడు మరోవైపు బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలు హక్కులు బిజెపి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేస్తూ కార్మిక వర్గం పై దాడి చేస్తుంది ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే సూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

## తిరుమల శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ కలకలం

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో మంగళవారం ఓ డ్రోన్ కెమెరాను గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం... రాజస్థాన్‌కు చెందిన సదరు యూట్యూబర్ మంగళవారం నాడు దాదాపు పది నిమిషాల పాటు శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ?ంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

## అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్న విద్యుత్ అధికారి లైన్మెన్ నాగేష్ పట్టించుకోని విద్యుత్ శాఖ



సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల మండలంలోని మంగళపేటలో నివసిస్తున్న మందుల రాజమ్మ అనే మహిళ దగ్గరికి వెళ్లి సర్వీస్ వైరు కనెక్షన్ ఇవ్వాలంటే 1500 ఇస్తావా 2000 ఇస్తావా ఇవ్వకుంటే సర్వీస్ వైరు బిగించను అంటూ బెదిరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు వివరాల్లోకి వెళితే ఇంటికి ఎదురుగా బోరు వేస్తూ బోర్ లారీ రావడంతో బోర్ లారీ తగిలి సర్వీస్ కనెక్షన్లన్నీ తెగి కింద పడ్డాయి అవి బిగించమని లారీ యజమానిని అడిగిన పట్టించుకోలేదు విద్యుత్ అధికారిని అడిగితే 1500 రూపాయలు అడిగినట్లు మంగళ పేట కాలనీవాసులు చెబుతున్నారు.

## శాంతి భద్రతలకు రాజీపడకుండా పనిచేస్తాం

**సిరివెళ్ల సర్కిల్ సిఐ దస్తగిరి బాబు**



పల్లె వెలుగు సిరివెళ్ల. సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని గ్రామాలలో ఎవరైనా ఎంతటి వారైనా అసంగిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కు పాదం మోపుతామని సిరివెళ్ల సర్కిల్ సిఐ దస్తగిరి బాబు హెచ్చరించారు. ఆయన సిరివెళ్ల సర్కిల్ పరిధిలో సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం సిరివెళ్ల సర్కిల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సిరివెళ్ల రుద్రవరం మండలాల్లోని పలు గ్రామాల్లో పేకాట, నాటుసారాయి,మట్కా, జూదం వంటివి ఇతర వేషానాలు గ్రామాలలో మానుకోవాలని గ్రామాల్లో కక్షలు కార్పన్యాలు ప్రతికారాలు మానివేసి ప్రజలు స్వఛరేదంగా సోదర భావంతో మెదగాలని ఆయన పిలుపునిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే గ్రామాలలో ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల చిన్న పిరయ్య యాదవ్ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ ఆఫీస్ మీద దాడి నిందితుల అరెస్టు



కర్నూలు పల్లె వెలుగు .. గురువారంసాయంత్రం ఏడు గంటల సమయంలో కల్లూరు మండలం డి మార్ట్ వెనకాల గల టీడీపీ ఆఫీస్ మీద దాడి చేసి అందులో ఉన్న శేఖర్ గౌడ్ అనే వ్యక్తిని ఇంకా కొంతమందిని వేట కొడవళ్ళు, కత్తులతో చంపడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అరెస్టు చేయడం జరిగినది. గురువారం తారీకు సాయంత్రం ఏడు గంటల సమయంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి అదే రోజు రాత్రి శేఖర్ గౌడ్ తండ్రి భూషణ్ గౌడ్ వయస్సు 32 సం,, బృందావన్ నగర్ కర్నూల్ అను అతని పిర్యాదు మేరకు కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 127/2025 గా కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ముద్దాయిలను ఈ దినం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తులను వేట కొడవల్లను స్వాధీనం చేసుకొని వారిని గౌరవ కోర్టు వారి ఎదుట హాజరు పెట్టడం జరిగినది.

ముద్దాయిల వివరాలు:

1 భూపని ప్రభాకర్ నాయుడు, తండ్రి వెంకట నాయుడు, వయస్సు 33 సం,,కర్నూల్

2 కాశి ఏ కాశి బాబు తండ్రి నాగేశ్వర్ రావు వయస్సు 29 సం,, కర్నూల్,

3 రహంతుల్లా తండ్రి ఫిరోజ్ వయస్సు 29 సం,,

4 పటన్ సలాం ఖాన్ వయస్సు 29 సం,, వీరందరూ వైసిపికి చెందిన వారు.

నలుగురిని అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కర్నూల్ డి.ఎస్.పి బాబు ప్రసాద్ , కర్నూల్ ఫోర్త్ టౌన్ సిఐ మధుసూదన్ గౌడ్ మరియు ఎస్ఐ చంద్ర శేఖర్ రెడ్డి సిబ్బంది



పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

పల్లె వెలుగు ఏప్రిల్ 15 డోన్ పట్టణ అగ్నిమాపక కేంద్రంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డోన్ అగ్నిమాపక శాఖ అధికారి రంగసామి గౌడ్ తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ఆర్టీసీ డిఎం ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాథమిక దశలో మంటలను ఎలా ఆర్పాలో ప్రజలకు అవగాహన కల్పించడమైనది. అగ్నిమాపక సిబ్బంది చేసిన నీటి విన్యాసాలను పట్టణ ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. పాత బస్టాండ్ రైల్వేటేషన్ కూడలిల యందు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలిపే



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 15 పల్లె వెలుగు** వెనుకబడిన తరగతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, గతంలో ఎన్నడూ లేనంతగా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో బీసీలకిచ్చిన ప్రతి హామీని నెరవేరేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ కులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మేలుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బీసీ కులాల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారన్నారు. 2024-25 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ లో బీసీలకు రూ.48 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒకవైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనంటే మంత్రి సవిత స్పష్టంచేశారు.. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేయనున్నామన్నారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. చేనేతలకు అందజేసే పథకాలపైనా నేతన్నలకు వివరించాలన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తున్నామన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం మేర సీట్లు కేటాయింపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. నామినేటెడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వర?కారులకు ప్రత్యేక కార్పొరేషన్



ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

**సమస్యల పరిష్కారానికి కృషి** ఈ సందర్భంగా ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు పలు సమస్యలను మంత్రి సవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రమందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన స్థాయిలో సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. మరికొన్ని సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు కేవలం ప్రకటనలకు, వైసీపీ నాయకులకు రాజకీయ ఉపాధి కల్పనకే పరిమితమయ్యాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో బీసీ కార్పొరేషన్లకు పూర్వవైభవం వచ్చిందని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నందం అబద్ధయ్య, వీరంకి వెంకట గురుమూర్తి, దూండి రాకేశ్, పి.విజయకుమార్, సదాశివం, ఆర్కే నాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

# పల్లె సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందాలు



**జూపాడుబంగ్లా ఏప్రిల్ 15 పల్లె వెలుగు** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి తిరునాళ్ల సందర్భంగా బండ లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండ్రా సురేంద్రనాథరెడ్డి,హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మండ్ర సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్ల అని ఇప్పుడు ఎడ్ల పెంపకము తగ్గుతున్న రోజుల్లో మరలా వాటిని గుర్తు చేసేలా ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రైతులకు గుర్తు చేసేలా సంతోషకరమైన వాతావరణంలో ప్రజలు పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. చూడడానికి చాలా ఆనందంగా ఉంది అన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేత . ఈ పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర యాదవ్, పోతులపాడు రవికాంత్, పిక్కిలి శ్రీనివాసులు,తర్తూర్ రమణారెడ్డి, తర్తూరు దేవస్థానం చైర్మన్ నారాయణరెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, దొరబాబు, నారపు రెడ్డి, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# మహిళలకు 15లక్షల 94వేల రూపాయల చెక్కుల రుణాలు పంపిణీ







**-కష్టాన్ని, ప్రతిభను నమ్ముకొని ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి అక్కాచెల్లెమ్మకు అభినందనలు**

**-మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 . పల్లె వెలుగు:**శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా రుణాలను పొందిన ప్రతి అక్కాచెల్లెమ్మ తమ కష్టాన్ని, ప్రతిభను నమ్ముకొని వ్యాపారాలను చేస్తూ ఆర్థికాభివృద్ధి సాధించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో 102 మంది మహిళలకు 15లక్షలా 94వేల రూపాయల విలువగల చెక్కులను రుణాలుగా ఆయన అందజేశారు. అనంతరం వివిధ వ్యాపారాలు చేస్తున్న మహిళలు తమ వ్యాపార అనుభవాలను, విజయాలను తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ......నంద్యాల ప్రజలకు శిల్పా కుటుంబం శిల్పా సేవాసమితిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఎటువంటి లాభాపేక్షలేకుండా నిస్వార్థంగా వివిధ సేవాకార్యక్రమాలను నిరంతరాయంగా చేపడుతున్నానన్నారు. అయినా తమ సేవలను అడ్డుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార రుణాలు పొందిన ప్రతి అక్కాచెల్లెమ్ములు తమ కష్టాన్ని, ప్రతిభను నమ్ముకొని వ్యాపారాన్ని చేస్తూ తమ కాళ్లపై నిలబడుతూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి సాధించి అనేక మంది పేద మహిళలకు ఉపాధికల్పించాలని కోరారు. మహిళలు ధైర్యంగా కుటుంబాన్ని నడిపించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూరి?ను, మేనేజర్ హరిలీల, శిల్పా సేనాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది, మహిళా బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం: లింగమయ్య




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 15 పల్లె వెలుగు** ప్రమాదాలు చెప్పి జరుగవు.

అది ఎప్పుడు? ఎక్కడ? ఎలా? జరుగుతాయో ఎవరికి తెలుసు? కానీ అలా చెప్పి దేవునిపై పూర్తి గా భారం వేసి దేవుడా నువ్వే దిక్కని వదిలేయలేము కదా? అలా వదిలేస్తే,గాల్లో దీపం పెట్టేసింది, ఎప్పుడు ఆరిపోతుందో? అని ఎదురు చూస్తున్నట్ల వుతుంది. మొత్తానికి తగినంత ముందస్తు జాగ్రత్త చర్యలు అవసరము విపత్తు నిర్వహణ అని అంటారు. ఈ విధంగా జరగబోయే ప్రాణా నష్ట, ఆస్తి నష్టాన్ని,పూర్తిగా కాకపోయినా,కొంత మొత్తంలో అధ్యయనంతవరకు తగ్గించుకోవచ్చు. ఈ విషయంలో అమెరికా, చైనా లాంటి అగ్రరాజ్యాలు చాలా అడ్వాన్స్ గా ఉన్నాయి. ప్రమాదాలు దినచర్యలో భాగము కాదు. కానీ సిద్ధంగా ఉండాలి.

**మొత్తానికి ప్రజల్లో అవగాహన కలిగించాలి.**

**ఇందులో భాగంగా,** అగ్నిమాపక సిబ్బంది వారోత్సవాలు నేటితో ప్రారంభ మైనట్లు ఆ శాఖ అధికారి లింగమయ్య తెలిపారు. అనంతపురంలోని టవర్ క్లాక్, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించామన్నారు. అగ్నిప్రమాదంలో ఏ విధంగా నివారించాలో ప్రయోగపూర్వకంగా చేసి చూపించమన్నారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో కర పత్రాలను ప్రజలను పంపిణీ చేశారు. చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల పెద్ద పెద్ద భారీ మూల్యాన్ని చెల్లించవలసి ఉంటుంది. చిన్న చిన్న తప్పులు జరగకుండ ఆపి, పెద్ద పెద్ద ప్రమాదాలను ఆపుదాం.

# నేరనివారణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్







**-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**-సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండండి**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 .పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్షణంగా విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా పోలీసు అధికారులు ముఖ్యమైన కూడళ్ళు, నేరాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పర్యటించడంతో పాటు డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచడం జరుగుతుంది.పోలీస్ అధికారులు గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ఆధిపత్యాల పోరులో గొడవలకు దిగి విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని,వీటివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మీ కుటుంబాలలో పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నారని వారికి ఏదైనా ఉద్యోగం వచ్చినప్పుడు కచ్చితంగా పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుందని ఆ కుటుంబంలో ఎవరి పైన అయినా కేసులు ఉంటే సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదున్నారు. పోలీస్ కేసులు ఉంటే తమ పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీరు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని, అలాగే నీకు బ్యాంకు నుండి లోన్ శాంక్షన్ అయిందని మీ ఫోన్ కు ఓటిపి వస్తుంది చెప్పమని అడుగుతారు కనుక మీరు ఓటిపి వివరాలను వారికి తెలుపకూడదని చెప్పారు. అలా ఎవరైనా చెప్తే మీ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఖాళీ అవుతాయని అటువంటప్పుడు అప్రమత్తంగా ఉండి 1930కి ఫోన్ చేసి పోలీసులకు వివరాలు తెలిపితే సైబర్ నెరగాళ్ల అకౌంటును సీజ్ చేయడం జరుగుతుందని తద్వారా మీ డబ్బును మీ అకౌంట్లోకి జమ చేసే వీలు ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని కావున ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేయడం జరుగుతుంది.

# వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లింలకు తీవ్ర అన్యాయం

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం న్యాయవాదుల నిరసన ర్యాలీ






**బనగానపల్లె ఏప్రిల్ 15 పల్లె వెలుగు** ఇటీవల కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజానికి తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉందని వెంటనే ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వము ఉపసంహరించి గతంలో ఉన్న వక్ఫ్ బోర్డు బిల్లును యధావిధిగా కొనసాగించాలని ముస్లిం అడ్వకేట్ ఫోరం డిమాండ్ చేసింది. మంగళవారము ఫోరం ఆధ్వర్యంలో ముస్లిం న్యాయవాదులు స్థానిక సివిల్ కోర్టు ఆవరణము నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకొని గతంలో ఉన్న వక్ఫ్ బోర్డు బిల్లును యధావిధిగా కొనసాగించాలని వారు నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం చేరుకొని తహసిల్దార్ కు ఒక వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ముస్లిం అడ్వకేట్ ఫోరం న్యాయవాదులు మాట్లాడుతూ ఈ వక్ఫ్ అమెండ్ మెంట్ ఆక్ట్ 2025 రావడం వలన ముస్లింల సంక్షేమానికి మరియు ఇస్లాం ధర్మానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంతేకాకుండా బి.జె.పి. ప్రభుత్వము మన దేశంలో అందరికి ఒకే విధంగా చట్టం చేసే విధంగా కామన్ సివిల్ కోడ్ ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నదని ఈ వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిమ్ లకు అన్యాయం,వారి ఆస్తులకు భద్రత కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్ ఆమోదం కావడానికి మద్దతు తెలిపి ముస్లింలకు మోసం చేసినారని కావున వక్ఫ్ అమెండ్ మెంట్ ఆక్ట్ - 2025 రద్దయ్యే వరకు అన్ని జమాత్లు,పేష్ మామ్లు,మతపెద్దలు మరియు ముస్లిం సమాజం తో కలిపి శాంతియుతంగా రాజకీయ పార్టిలకు అతీతంగా పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు.

# మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 15:** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముంబాగాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నందు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మాల మహానాడు నాయకుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మడకశిర నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ బసవరాజు తోటి నాయకులతో కలిసి ప్రత్యేక అతితులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల వెనుకబడిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని తెలియజేసి అందరికి భారతరత్న డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దళిత నాయకుల ఆద్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నరసింహమూర్తి, కాచి కుంట వెంకటేష్, వెలుగు మల్లికార్జున, లాయర్ కృష?మూర్తి, జయరామప్ప, మూర్తి, ఆర్ తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**సి. బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 15 తారీకు** సి బెళగల్ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం రోజున మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సి బెళగల్ ఎంపీడీవో రాణెమ్మ తెలియజేశారు. మంగళవారం రోజున అమె మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపిపి బొంతల మునెప్ప ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు,ఎంపీటీసీ లు మరియు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని,అదేవిధంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో రాణెమ్మ తెలియజేశారు.



# కెంకెర ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు


**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 15:** మండల పరిధిలోని కెంకెర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పురవీధుల గుండా పూర?కుంభంతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ తరపున ప్రత్యేక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని డీజే వాయిద్యాలనడుమ, ఊరేగింపు కార్యక్రమం జరగడం అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ యువక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# వినూత్న అగ్రి టెక్ ఎరువులు వాడండి

## భూమిలో పోషకాలు పెంచుకోండి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15 పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయని "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నారు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని పరమానదొడ్డి, బనవాసి, గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జీమ్%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఫీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%ం%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బూస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి,మరియు లింగన్న, నాగేష్,గిడ్డయ్య, కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.



# నగరపాలక పీఆర్వో బదిలీ



కర్నూలు పల్లె వెలుగు నగరపాలక సంస్థ పీఆర్వోగా పనిచేస్తున్న కే.యల్.యన్. రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను ప్రకాశం జిల్లా పొదిలి మున్సిపాలిటీ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి యస్.సురేష్ కుమార్ మంగళవారం జీవో నెంబర్ 303 విడుదల చేశారు. కాగా ఇప్పటికే ఆయన నందికొట్కూరు, డోన్, నగరి, పుత్తూరు మున్సిపాలిటీలకు కమిషనర్‌గా పనిచేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కర్నూలు నగరపాలక సంస్థకు వచ్చిన ఆయనను మంగళవారం పొదిలి మున్సిపాలిటీకి ప్రభుత్వం బదిలీ చేసింది.

# రసవత్తరంగా సాగిన బండలాగుడు పోటీలు



సి బెళగల్ పల్లె వెలుగు . ఏప్రిల్ 15వ తారీకు సి బెళగల్ మండలం కృష్ణదొడ్డి గ్రామంలో జరుగుతున్న శ్రీ కోన వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ఆరు పళ్ల విభాగం బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. జిల్లా నుంచే ఇతర జిల్లాల నుంచి వచ్చిన 9 కాడ్ల జతల ఎడ్ల పోటీలో తలపడ్డాయి. ఇందులో ఆంజనేయ రెడ్డి కంపపాడు గద్వాల జిల్లా ఎడ్ల జత 4736.04 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. వరలక్ష్మి బి తాండ్రపాడు కర్నూలు జిల్లా ఎడ్ల జత4706.10 అడుగులతో ద్వితీయ స్థానంలో, నల్ల రెడ్డి రాయవరం %ఆ% లక్ష్మీ నరసింహ దైవం దీన్నే ఎడ్ల జత 4250 అడుగులతో త ృతీయ స్థానంలో, ఆంజనేయులు నందవరం కర్నూలు జిల్లా 375 0%ఆ% మద్దిలేటి ఎనగండ్ల%ఆ% నరేష్ ఉత్తనూర్ గద్వాల జిల్లా3750 అడుగులతో నాల్గవ స్థానం. నాగేంద్ర తిప్పనూరు కర్నూలు జిల్లా వారి జత3343.10 అడుగులతో 5వ స్థానంలో నిలిచాయి. కాగా నిర్వాహకులు విజేతలకు దాతల సహకారంతో వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు 6 వేలు. 5 వేల రూపాయలు బహుమతులు అందజేశారు.



# కూలీలకు తప్పిన పెను ప్రమాదం



మహానంది ఏప్రిల్ 15 పల్లె వెలుగు:- మహానంది మండలం ఎంసీ. ఫారం గ్రామంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం మహానంది నందు కూలీలకు పెను ప్రమాదం తప్పింది.మంగళవారం మధ్యాహ్నం అయ్యన్న నగర్ కు చెందిన కూలి మహిళలు పాలేరు వాగు అవతలి నుండి ట్రాక్టర్లో ఉల్లిగడ్డలు తీసుకుని వస్తున్న తరుణంలో, ఉద్యాన పరిశోధన కేంద్రం ఆవరణలోని పాలేరు వాగులో ఉన్న బ్రిడ్జి దాటుతున్న సమయంలో ఏగువారు ఎక్కేటప్పుడు డ్రైవర్ అదుపు చేయలేకపోవడంతో, ట్రాలీ కిందకి ఒరిగి అందులోని కూలీలు వాగులో పడిపోయారని స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో ఇద్దరి కూలీలకు గాయాలయ్యాయని,నంద్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.డ్రైవర్ లేకపోవడంతో పరిశోధన స్థానంలోని మామిడి తోట కొనుగోలు దారుడితో,ట్రాక్టర్ నడిపించడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు.వాహనం సరిగ్గా నడపడం రాకపోవడంతో ఈ ఘటన చోటు చేసుకుందని పేర్కొన్నారు.

# గడివేముల మూల పెద్దమ్మ రెండవ మంగళవారం హుండీ లెక్కింపు..



పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో వెలిసిన శ్రీ శ్రీ మూల పెద్దమ్మ హుండీ రెండవ మంగళవారం లెక్కింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి గారి పరిరక్షణలోకి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈరోజు తాత్కాలిక హుండీ లెక్కింపు భక్తుల కానుకల ద్వారా నగదు లెక్కింపు చేపట్టారు, భక్తులు అమ్మవారికి సమర్పించిన 61862 రూపాయల ఆదాయం వచ్చింది, భక్తుల చందాల ద్వారా వచ్చిన ఆదాయం.21600 రూపాయలు దేవస్థానమునకు వచ్చినది అని కార్యనిర్వాహణ అధికారి ఎస్ రామలింగారెడ్డి తెలిపారు సేవ టికెట్ల ద్వారా వచ్చినది19775 రూపాయలు వచ్చినది మొత్తము ఈ ఒక్క మంగళవారం రోజు 103237, రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు సిబ్బంది తెలియజేయడం, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమణారెడ్డి,దేశం నరేంద్ర నాథ్ రెడ్డి,ఆలయ ఈఓ రామలింగారెడ్డి, రామసుబ్బయ్య,కమిటీ పెద్దలు మాచర్ల,మొదలగువారు పాల్గొన్నారు..

# ఉపాధి నిధులు బొక్కేసారు..



వరికుంటపాడు ఏప్రిల్ 15 పల్లె వెలుగు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం లో జరిగిన ఉపాధి పనుల నిధులు పక్కదారి పట్టాయి. పనులు చేయకుండా ఏం బుక్స్ నమోదు చేయడం, మస్టర్ల నమోదులో తేడాలు, కూలీల సంతకాలు కూడా వారే నమోదు చేసుకున్న వైనం, 11,18776 రూపాయల నిధుల దుర్వినియోగం సామాజిక తనిఖీల్లో బయటపడింది. స్పందించిన డ్వామా పిడి. గంగాభవాని ఇద్దరు %ఖ% లను,ఒక %జఆ% నీ సస్పెండ్ చేస్తూ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..

# బుట్టా శివ నీలకంఠ కి కృతజ్ఞతలు



గోనెగండ్ల పల్లె వెలుగు ఏప్రిల్ 15గోనెగండ్ల మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా చికెన్ రాజా, మండల కార్యదర్శిగా కదమల ఉరుకుంద, మండల ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా అల్లగొండ సత్తార్ ను పార్టీ నూతనంగా నియమించింది. ఈ నియామకాలు మన పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే విధంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాం. ఈ బాధ్యతలు మాకు అప్పగిస్తూ నమ్మకాన్ని చూపిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కి, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ కి మనసూర్తిగా క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారు చూపిన మార్గదర్శకత్వం పట్ల మేము ఎప్పటికీ క ృతజ్ఞులమే. ఈ నియామకాలకు సహకరించిన జిల్లా పార్టీ కార్యదర్శి టీ. బంధే నవాజ్ కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వారి సహకారం మా నాయకత్వాన్ని ముందుకు నడిపించేలా మారింది. మాపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన బుట్టా శివ నీలకంఠ ని పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇది మా గౌరవానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కే మాబు వలి, మాజీ ఉప సర్పంచ్ గోవిందు, నదిముల్లా జగిలి ఉస్మాన్ సాబ్, తదితర వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్ వాగేష్ జన్మదిన వేడుకలు



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 15 : అమరాపురం మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ జన్మదిన వేడుకలను తోట లో మంగళవారం ఆయన అభిమానులు వైకాపా నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు వాగేష్ సమక్షంలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనుంజయ, మాజీ సర్పంచ్ జోగేంద్ర, యంజారప్ప, సిద్దేశ్వర, నరసింహమూర్తి తదితరులతోపాటు ఆయన అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# జిల్లాలో అత్యధిక వర్షపాతం: అశోక్ కుమార్




అనంతపురం అర్బన్ పల్లె వెలుగు ఏప్రిల్ 15 వాతావరణ వార్త ఈ రెండు నెలల్లో ( మార్చి ఏప్రిల్ ) ఓ మోతాదులో వర్షాలు కురిసాయి. దీని ప్రభావం వాతావరణం కొద్దిగా చల్లగా మారింది. అనంతపురం జిల్లాలో 50 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ తెలిపారు. కనేకల్ లో 10.4, పుట్లూరులో 9.4, నార్పల లో 9.2, గుత్తి 7.2, కమ్మదూరు 2.6, ఉరవకొండ 2.2, బుక్కరాయసముద్రం 2.2 మిల్లీమీటర్ల వర్షపాతం పడిందని ఆయన తెలియజేశారు. నేడు జిల్లాలో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ట్రాక్టర్ ట్రాలీ బోల్తా.. తప్పిన ప్రమాదం



మహానంది ఏప్రిల్ 15 పల్లె వెలుగు:- మహానంది మండలం ఆంజనేయపురం గ్రామం వద్ద నంద్యాల -గిద్దలూరు జాతీయ రహదారిపై ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడిన ఘటన మంగళవారం ఉదయం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. అంకిరెడ్డి చెరువు సమీపంలోని వంకల నుంచి జెసిబి మిషన్ ద్వారా తవ్వి,ట్రాక్టర్లో గ్రావెల్ మట్టిని అతివేగంగా తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.మహానంది రోడ్డు భద్రతా విభాగం పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.ఏది ఏమైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# మాధవరం -1 లో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం







సిద్దవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 15 మాధవరం,1 గ్రామంలో మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వరుస చోరీలు నియంత్రణ నివారణకొరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో కాటన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించి ప్రతి గ ృహము తనిఖీలు చేపట్టి గ ృహ నివాసుల ఆధార్, రేషన్, డోర్ నెంబర్లు గుర్తించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని అనుమానితులు ఎవరైనా గ్రామంలో ఉంటే సమాచారం తెలపాలని గ ృహనివాసులు తన ఇంటికి తాళాలు వేసి వెళ్లేటప్పుడు సమాచారం తెలపాలని ద్విచక్ర వాహన దారుడు ఎవరైనా గ్రామంలో కొత్త వ్యక్తి వాహనానికి నెంబర్ లేకుండా సంచరిస్తే పోలీసులకు సమాచారం తెలపాలని అన్నారు ప్రతి ఒక్కరూ గ్రామంలో బాధ్యత వహించి చోరీలు అరికట్టేందుకు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్, సిద్దవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నవదాన్యాల సాగుతో నేల సారవంతం అవుతుంది

## వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ



కొత్తపల్లి- పల్లె వెలుగు రైతులు వారిపొలాల్లో నవధాన్యాలను సాగు చేసుకోవడం వల్ల నేల సారవంతం అవుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ, ఎన్ఎఫ్ఎ మోడలేక్టర్ సయ్యద్ భాషలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎం.లింగాపురం గ్రామానికి చెందిన పుల్లారెడ్డి రైతు పొలంలో నవధాన్యాల సాగు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు సాగు పూర్తి అయిన తర్వాత మరల నవధాన్యాలను సాగుచేసుకోవాలని సూచించారు. వీటి సాగుద్వారా నేల సారవంతం అవుతుందని, నీటిని నిల్వచేసుకొనే సామర్థ్యం కూడా పెరుగుతుందన్నారు. నీటితో తక్కువ వర్షపాతంలో కూడా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. భూమిని 365 రోజులు ఘటలతో కప్పిఉంచాలని అన్నారు. దీంతో భూమిలో పలురకాల సూక్ష్మజీవులు వ ృద్ధి చెంది, ఘటలకు కావాల్సిన పోషకాలను మొక్కలకి అందిస్తుందన్నారు. వీటిద్వారా కలుపును కూడా నివారించవచ్చున్నారు. భూమిలోని కార్బన శాతం గాలిలోకి ఆవిరి కాకుండా నవధాన్యాలు సాగువల్ల భూమిలో పట్టి ఉంచేందుకు దోహదపడుతుందన్నారు. నవధాన్యాలు, పచ్చరొట్ట పంటలను, నూనె పంటలు, పప్పుదినుసులు వేసుకోవాలని సూచించారు. రైతులు మట్టి పరీక్షలు చేసుకొంటే భూమిలో పోషకాల లభ్యత తెలుస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఆరోగ్యకరమైన పంటలు సాగును చేసుకోవచ్చున్నారు. కలుషితంలేని ఆహార పదార్ధాలను కేవలం ప్రకృతి వ్యవసాయం ద్వారా మాత్రమే పొందగలుగుతామన్నారు. అందులో భాగం గానే పుల్లారెడ్డికి చెందిన 4 ఎకరాలలో నవధాన్యాలను జల్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వీవీఏ ఇమాన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్ఎస్ఏ నాగరాజు, ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి రాజునాయక్, ఐసీఆర్పీఅంగస్వామి, డిజిటల్ ఇంటర్నల్ సుంకిరెడ్డిలు పాల్గొన్నారు.

# డోన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు




పల్లె వెలుగు ఏప్రిల్ 15 డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఒక పోక్సో కేసు నమోదైంది. 9 సంవత్సరాల బాలిక తన దగ్గరి బంధువు చేత డోన్ పట్టణ శివారులో లైంగిక దాడికి గురైంది. సోమవారం సాయంత్రం 4:00 గంటల సమయంలో నిందితుడు బాలికకు కొత్త బట్టలు కొనిస్తానని చెప్పి బాలికను ఇంటి నుంచి మోటార్ సైకిల్ పై పట్టణ శివారులోకి తీసుకెళ్లి బాలిక పై లైంగిక దాడి చేశాడు. ఆ తర్వాత ఆమెను తిరిగి ఇంటికి తీసుకురాగా బాధిత బాలిక విషయాన్ని తన తల్లి కి చెప్పడంతో తల్లి పట్టణ పోలీసులను ఆశ్రయించగా బాలిక తల్లి ఫిర్యాదు మేరకు మంగళవారం డోన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష తెలిపారు.

# వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని పుష్పయాగం





**ఒంటిమిట్ట ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 15** ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారి మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం వైభవంగా ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజా, చామంతి, గన్నేరు, సంపంగి, మొగలి దళం తదితర పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్ర, తమిళనాడు, కరా?టక రాష్ట్రాల నుండి 2.5 టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి.ప్రక ృతి వైపరీత్యాల నుంచి భక్తులను కాపాడాలని స్వామివారిని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు శ్రీవైష?వాలయాలలో పుష్పయాగం నిర్వహిస్తారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం కోసం
## గ్రామ సచివాలయం వద్ద మహిళల ఆందోళన




**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 15** రేషన్ బియ్యం అందలేదని గ్రామ సచివాలయం వద్ద మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని మాధవరం-1 ఎస్.కె నగర్ గ్రామం మహిళలు ప్రతినెలా అందించే రేషన్ బియ్యం అందలేదని మంగళవారం గ్రామ సచివాలయం,2 నందు మహిళలు ఆందోళన వ్యక్తం చేసి సమస్యను పరిష్కరించాలని స్థానిక వీఆర్వో రజిని ద ృష్టికి తీసుకెళ్లారు.ఈ సందరరేగా ఆ ప్రాంత మహిళలు మాట్లాడుతూ రేషన్ షాప్-15 నందు మాకు అందవలసిన రేషన్ బియ్యం సక్రమంగా అందక కిరాణా షాపుల్లో బియ్యం కొనుగోలు చేసుకుంటున్నామన్నారు.మా గ్రామంలో ఎస్.కే.నగర్,బంగారు పేట రేషన్ లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందలేదని సమస్య పరిష్కారం చేయాలని ఆందోళన చేయడంతో స్థానిక వీఆర్వో రేషన్ బియ్యం అందిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆందోళన చేస్తే తప్ప రేషన్ ఇచ్చే పరిస్థితుల్లో లేరని ఆ ప్రాంత మహిళలు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కారం కోసం క ృషి చేయాలని అన్నారు.

# సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం







## ఉండి నియోజకవర్గంలో రూ.3 కోట్లతో సీసీ కెమెరాలు ఏర్పాటు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ క ృష్ణంరాజు

**ఆకివీడు చీఫ్ బ్యూరో ఏప్రిల్ 15 పల్లె వెలుగు** ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, త్రాగునీరు వంటి మౌలిక వసతులతో పాటు సామాజిక భద్రత కూడా ఎంతో ముఖ్యమని దీనికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురాం క ృష?ంరాజు స్పష్టం చేశారు. మంగళవారం ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద పి 4 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గమంతా దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా నియోజవర్గానికి చెందిన అనేకమంది దాతలు డిప్యూటీ స్పీకర్ రఘురామ క ృష?ంరాజుకు నియోజకవర్గ అభివ ృద్ధికి విరాళాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వంద అడుగులకు ఒక సీసీ కెమెరా రావడం జరుగుతుందని అన్నారు. దీనివల్ల ప్రజలకు భద్రత మరింత పెరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన దాతలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అంతేగాక దాతలు అందించిన ప్రతి రూపాయి పారదర్శకంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఖర్చు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం క ృషి చేస్తున్నామని ఇందుకోసం ప్రతి పాఠశాలలోనూ ఆధునిక విద్యను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అదేవిధంగా ఎస్ బి ఐ సహకారంతో ఆకివీడులో హై స్కూల్ ను అభివ ృద్ధి చేయడం, కెనరా బ్యాంక్ సహకారంతో ఆకివీడులోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో పార్కు, యోగ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేయడం ద్వారా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని మొట్ట మొదటిసారిగా ఉండి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు రావడం జరుగుతుందన్నారు. దీనివల్ల నియోజవర్గంలో నేరాలు తగ్గడమే కాక, మహిళలకు భద్రత పెరుగుతుందన్నారు.ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా భద్రత కోసం భారీ ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం విరాళాలు అందించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా సూపర్ ఇంటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, సీఐ జగదీశ్వరరావు, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ క ృష?మోహన్, స్థానిక నాయకులు కొత్తపల్లి నాగరాజు, మోటుపల్లి ప్రసాద్, డాక్టర్ బిలాల్, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, ఎం డి మదిని, తోట పణి, బత్తుల శ్యామల, కిమిడి నాగరాజు, మోపిదేవి శ్రీను, గంధం ఉమా బొల్లా వెంకట్రావు, ఉన్నమట్ల సాంబశివరావు, వంశి, మోపిదేవి శ్రీను, పొత్తూరు వెంకటేశ్వరరాజు, భూపతి రాజు తిమ్మరాజు, దాట్ల బోసురాజు, నియోజకవర్గంలోని పోలీస్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## కుప్పంలో ఉత్సవాలు అగ్నిమాపక వారోత్సవాలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 15 :** కుప్పం పట్టణంలోని అగ్ని మాపక వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని అగ్నిమాపక అధికారి ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... వారం రోజులు పాటు జరిగే కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రాంతంలో, అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలను గురించి వివరించనున్నట్లు ఆయన తెలిపారు. అగ్ని ప్రమాద వారోత్సవాలు అవగాహన నిర్వహించడం వలన ప్రజలు అగ్ని ప్రమాదం నుంచి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కుమార్, రెడ్డన్న, నరేష్, క ృష?య్య, విజయ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు గైై హాజరైన మహిళా వైద్యాధికారి

**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్15** మండలంలోని పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి మంగళవారం విధులకు గైై హాజరయ్యింది, ఉదయం 10 గంటలకు కావస్తున్న వైద్యాధికారి రాకపోవడంతో స్థానిక వైద్య సిబ్బంది రోగులకు మందు బిళ్ళలు అందించారు. పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ఉండగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి 104 వైద్య సేవలలో వెలుగు పల్లిలో విధులు నిర్వహిస్తున్నారు.మరో డాక్టర్ రంగలక్ష్మి విధుల్లో లేకపోవడంతో డాక్టర్ ఎక్కడ అని సిబ్బందిని విచారించగా ఆమె కడప,డీఎంహెచ్వో కార్యాలయంలో మీటింగ్ లో ఉందని తెలియజేశారు.డాక్టర్ రంగలక్ష్మి విధులకు తరచూ డుమ్మా కొడుతుందని జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు వైద్యశాలలో పనిచేస్తూ తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు తెలియజేశారు. మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి విధుల తీరుపై డిఎం హెచ్ ఓ,నాగరాజును వివరణ కోరగా మంగళవారం తమ కార్యాలయంలో ఏ ఒక్క వైద్యాధికారికి కూడా మీటింగ్ నిర్వహించలేదన్నారు.డాక్టర్ రంగలక్ష్మి విధులకు గైై హాజరైన విషయాన్ని పూర్తిగా విచారించి ఆమెపై తగు చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ నాగరాజు తెలియజేశారు.

## పిల్లల మొదటి సంరక్షణ పై శ్రద్ధ వహించాలి



**ఆళ్లగడ్డ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 15, పల్లె వెలుగు** పిల్లల మొదటి వెయ్యి రోజుల సంరక్షణ పై శ్రద్ధ వహించాలని, అలాగే రక్త హీనత కలుగకుండా పౌష్టిక ఆహారం తీసుకొని, పరిశుభ్రం గా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకునే విధంగా కార్యకర్తలు తల్లులకు వివరించాలని సి హెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ సుజాత, కర్నూలు హాస్పిటల్ మానసిక వైద్యులు డాక్టర్ యతిరాజు, సిడిపిఓ తెజేశ్వరి లు తెలిపారు. మంగళవారం స్థానిక ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ ఆవరణం లో పౌవస్టికాహార పక్షోత్సవం లో భాగంగా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ పరిధిలోని ఆరు మండలాల అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ సుజాత ఆసుపత్రి కానువులు, రక్తహీనత, పోషక ఆహారం, పరిశుభ్రత ల పై, డాక్టర్ యతీరాజు మానసిక సమస్యలు, గరవేతి నుండి రెండు సంవత్సము ల శిశువు వరకు సంరక్షణ పై, సిడిపిఓ తెజేశ్వరి పిల్లలలో ఉభకాయం, పోషకాహారం పై అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం లో ఆరు మండలాల సూపర్ వైజర్లు, మెప్మా హసీనా, ఎ ఎన్ ఎం లు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఏప్రిల్ 20 నుండి ఓపెన్ ఇంటర్, ఎస్ ఎస్ సి పరీక్షలు.
### ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చీకటి వెంకట్రాంనరసయ్య.



**కేసముద్రం, ఏప్రిల్ 15పల్లె వెలుగు):** ఈనెల 20వ తారీకు నుండి ఓపెన్ ఇంటర్, పది వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని కేసముద్రం(వి) ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చీకటి వెంకట్రాంనరసయ్య తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థుల హాల్ టికెట్లు స్టడీ సెంటర్ కు చేరుకున్నాయని, అభ్యర్థులు సకాలంలో హాల్ టికెట్లు తీసుకొని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

## ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో బైరాపూరు అభివ ృద్ధి



**వెల్దండ,ఏప్రిల్,16 పల్లె వెలుగు** కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతోనే బైరాపూరు గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తలారి నరసింహ అన్నారు, మంగళవారం అండర్ డ్రైనేజీ పనులను నరసింహ ప్రారంభించారు ఈ సందరరేగా నరసింహ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి నిధులతో గ్రామంలో పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ పనులను కొనసాగిస్తామని అన్నారు, త్వరలోనే అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో శీను నాయక్, కొడుపూరి చెన్నయ్య,మాజీ వార్డు మెంబర్ నల్ల ఎల్లమ్మ,కొడుపూరి అంజమ్మ,నల్ల పెద్ద జంగయ్య,బుర్రె అంజయ్య,బుర్రె బాల నరసింహ, జోగు శేఖర్, జంగమ్మ,లక్ష్మమ్మ, మంగలి సత్తయ్య,కోర మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## పవన్ 'కన్వర్టెడ్ సనాతని': పేర్ని నాని

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర విమర్శలు చేశారు. పవన్ కల్యాణ్ ఒక 'కన్వర్టెడ్ సనాతని' అని ఆయన అభివరి?ంచారు. ఎన్నికలకు ముందు తన వైఖరికి, ఎన్నికల్లో గెలిచి ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రదర్శిస్తున్న వైఖరికి మధ్య స్పష్టమైన తేడా ఉందని పేర్ని నాని ఆరోపించారు. పేర్ని నాని మాట్లాడుతూ, "ఎన్నికల ముందు వరకు తనకు అన్ని మతాలు, కులాలు సమానమే అని పవన్ కల్యాణ్ చెప్పారు. కానీ ఎన్నికల్లో గెలిచి, డిప్యూటీ సీఎం అయిన తర్వాత ఆయన కాషాయ వస్త్రాలు ధరించి, తాను సనాతన ధర్మ పరిరక్షకుడినని ప్రకటించుకుంటున్నారు" అని పేర్కొన్నారు.

## ఆలమూరు గ్రామంలో
## ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు..



**ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్ 15 పల్లె వెలుగు** రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలోని బస్టాండ్ వద్ద శివాలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డకు చెందిన డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్ల బ ృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ప్రముఖ డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, ఆర్థోవైద్య నిపుణులు డాక్టర్ టి ఎన్. లక్ష్మిరెడ్డి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ చంద్రిక రోగులను పరీక్షించి ఉచితంగా మందులను కూడా అందజేశారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక కంటి వైద్య సమస్యలు ఉన్నవారికి తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి అద్దాలను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరరేగా స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ లక్ష్మిరెడ్డి, డాక్టర్ యశ్వంత్ రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల లోని పలు గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 14 గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటినుండి ప్రతి మంగళవారం శుక్రవారం ఏదో ఒక గ్రామంలో తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ హర్షిత ఫార్మాసిస్టు మధుసూదన్ , వైద్య సిబ్బంది రవి, బాచేపల్లి తండా క ృషా?నాయక్, ఆఫ్తాలమిక్ అసిస్టెంట్ అజయ్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లం ఐలయ్య మ ృతి పట్ల నివాళులర్పించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి



**కేసముద్రం, ఏప్రిల్ 15 పల్లె వెలుగు** ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన మల్లం యాకయ్య, తండ్రి మల్లం ఐలయ్య మరణించగా మంగళవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, ఐలయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మల్లం యాకయ్యను ఓదార్చి ధైర్యం చెప్పారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ తో పాటు మండల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య, కోమటిపల్లి మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, మామిండ్ల కోమల పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఎంఎల్ఏ ల చిత్రపటాలకు పాలాభిషేకం.

**ఎస్సీ వర్గీకరణ, భూభారతి చట్టాలు తెచ్చినందుకు కృతజ్ఞతలు.**
**ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కృషి.**
**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి.**



కేసముద్రం, ఏప్రిల్ 15 పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, పిఏసిఎస్ కేసముద్రం వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, భూభారతి చట్టాలు తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబాబాద్ ఎంఎల్ఏ డా.భూక్య మురళీ నాయక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా అమలుపరుస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందన్నారు. ఏప్రిల్ 14 ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మూడు దశాబ్దాలుగా ఎస్సీ కుల వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న వర్గాలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ సర్కారు 15 శాతం రిజర్వేషన్లను మూడు భాగాలుగా విభజించి అమలు చేయడానికి జీవోను జారీ చేసిందని, ధరణి పోర్టల్ వలన ఎన్నో ఇబ్బందులకు గురైన రైతుల ఆవేదనను చూసి భూమాత పోర్టల్ ను తెస్తానని మాట ఇచ్చిన ప్రకారం భూమాత పోర్టల్ ను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ అని, వారి అభివ ృద్ధి కోసం అహర్నిశలు క ృషి చేస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. పేదవారు కడుపు నిండా అన్నం తినాలని, ప్రతి రోజు పేదవాడి ఇంట్లో పండగ వాతావరణం ఉండేలా రేషన్ ద్వారా సన్నబియ్యం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబటి లక్ష్మి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల క ృష?మూర్తి, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, లింగాల నేతాజీ, లాకావత్ బాలు నాయక్, ఇనుముల కరా?కర్, వెంకట్రాం నరసయ్య, సామ శ్రీనివాస్, కొడారి నాగేంద్రబాబు, భోగం రమ, కొనకటి మధు, సింగిరెడ్డి క ృష?, కొనకటి వెంకటరెడ్డి, కుసుమ సాంబమూర్తి, వంతడుపుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల రూ.5 వేల ఆర్థిక సహాయం



కేసముద్రం, ఏప్రిల్ 15 పల్లె వెలుగు ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన ఎల్లబోయిన సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లం వెంకటేశ్వర్లు అండ్ సన్స్ సంతోష్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆది చందు, రాయిలి శేఖర్, మల్లం ఐలయ్య, ఎల్లబోయిన కనకయ్య, శ్రీను, బొల్లం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా గోదావరిలో రోడ్లు.. ఆపేవారు ఎవరు?





**వాడ గూడెం ప్రాంతంలోని గోదావరిలో 2 కిలోమీటర్ల మేర లారీల్లో ఇసుక లోడింగ్ చేసేలా పలు రోడ్లను వేస్తున్నారు.**

ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 15( పల్లె వెలుగు ,మంగపేట న్యూస్ : ఆపేవారెవరు.. అడిగేవారు ఎవరు... అన్న చందంగా ఉంది మండలంలోని వాడ గూడెం పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ కాంట్రాక్టర్ల పరిస్థితి. టీజీ ఎండీసీ నుండి అనుమతులున్నాయంటూ వాడ గూడెం ప్రాంతంలోని గోదావరిలో 2 కిలోమీటర్ల మేర లారీల్లో ఇసుక లోడింగ్ చేసేలా పలు రోడ్లను వేస్తున్నారు.
ఏడీ మైనింగ్స్ నుండి అనుమతులున్నాయంటూ మండలంలోని చుంచుపల్లికి చెందిన ఓ పట్టా రైతు పేరుతో ఉన్న భూమి నుండి రెండు, మూడు రోజులుగా జేసీబీ, టిప్పటర్లను వినియోగిస్తూ రాత్రి పగలన కుండా వందలాది టిప్పర్ల మట్టిని గోదావరిలోకి తోలుతూ కిలోమీటర్ల మేర యదేచ్ఛగా రోడ్లు వేస్తున్నారు. ఈ విషయమై స్పందించాల్సిన టీజీ ఎండీసీ అధికారులు స్పందించకపోవడంతో ఇసుక కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇసుక పాలసీ వ్యవహారంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు లారీలలో అదనపు లోడింగ్, దొంగ వేబిల్లుల వ్యవహారంలో ఇటీవల మండలంలో హడావిడి చేసిన జిల్లా రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఈ విషయంలో స్పందించి అనుమతులు లేకుండా గోదావరిలో జరుగుతున్న అక్రమ రోడ్ల వ్యవహారంపై విచారణ జరిపి సదరు కాంట్రాక్టర్ల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ తోట రవీందర్ ను వివరణ కోరగా మట్టి తోలకాలకు ఎలాంటి అనుమతి లేదని మూడు రోజుల సెలవు దినాలకు ముందు ఇసుక కాంట్రాక్టర్లు ఏడీ మైనింగ్ నుండి అనుమతి లెటర్ తెచ్చినట్లు సమాచారం ఇచ్చారని రెవిన్యూ నుండి ఎలాంటి అనుమతి లేదన్నారు. చుంచుపల్లికి చెందిన పట్టా రైతుల నుండి మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం ఉందని రెవెన్యూ అనుమతి లేకుండా గోదావరిలో రోడ్లు వేయడం సరైందికాదన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై రివ్యూ ఉన్నందున ఆర్ఐలను పంపి విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



వెల్దండ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య శ్రీశైల మల్లికార్జున అన్న సత్రం డైరెక్టర్ నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు, వార్త దినపత్రిక నాగర్ కర్నూల్ జిల్లా స్టాపర్ బచ్చు రామక ృష? గారి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వావిళ్ళ సంజీవ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ ృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర






ఈరోజు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నగారగడ్డ తండా బైరాపూర్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు మరియు బాపూజీ గురించి చేసిన సేవలు అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ గురించి వివరణ జై సంవిధాన్ అందరికీ సమానత్వం హక్కులు కొరకు కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టడం జరిగింది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పొలము లేని కూలీలకు ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు రుణమాఫీ రైతు భరోసా 12000 ఎకరాకు ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉచిత కరెంటు 500 కె గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం వచ్చినాక 55 వేల ఉద్యోగాలు గ్రామాలలో సిసి రోడ్లు కొత్తగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సన్న బియ్యంతో పాటు పేదల ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతుంది ఈ కార్యక్రమంలో వెల్దండ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,సంజీవ కుమార్ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పర్వత్ రెడ్డి కొయ్యల పుల్లయ్య అలీ భాయ్, కడారి శ్రీను ,రాణి లాలూ నాయక్,తిరుగుడు రాజు,తలారి నరసింహ,తలారి జంగయ్య తో పాటు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఐపీఎస్**



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 15( పల్లె వెలుగు) భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, రెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టాన్ని అమలు తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కల్వకుర్తికి చెందిన ఇద్దరు యువకులు అరవింద్ చారి కార్తీక్ చారి మృతి





కల్వకుర్తిపట్టణంలోని గాంధీనగర్.కాలనీకిచెందినఇద్దరు యువకులకుదేవరకొండనుండి చారగొండమధ్యలోఎర్రకుంటపల్లి వద్దరోడ్డుప్రమాదంజరిగిందని సమాచారముఅక్కడిక్కడే ఇద్దరు మ ృతి చెందారు అని తెలుస్తోంది. యువకులు అరవింద్ చారి కల్వకుర్తి బస్టాప్ వెనుకల మిల్స్ హెూటల్స్.నడుపుతున్నాడు,కార్తీక్ చారి కరెంటు సబ్ స్టేషన్ లో చేస్తుంటాడని సమాచారం. ఇంకా వీరి మ ృతికి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది%ా

# మే 14న మిస్ వరల్డ్ టీం రాక.





**రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.**
**సమన్వయంతో విజయవంతం చేయాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 15 ( పల్లె వెలుగు
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హెూటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.
పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు.
సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన డా.హెచ్.ప్రణీత్ కుమార్




ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 15 (పల్లె వెలుగు ఏటూరు నాగారం మండలం కీబోర్డ్ ప్లే చేయడంలో డా.హెచ్.ప్రణీత్ కుమార్ సంగీత పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం కొం డాయిలో వైద్యునిగా పనిచేస్తున్న డాక్టర్ హెచ్ ప్రణీత్ కుమార్ డిసెంబర్ 1 న హలేల్ మ్యూజిక్ నిర్వహించిన స్కూల్ ఆన్ లైన్ సంగీత పోటీల్లో పాల్గొన్నారు.ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో అతను గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు.ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ చేతుల మీదగా సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ అందుకున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన డాక్టర్ హెచ్ ప్రణీత్ కుమార్ ను సంగీత ప్రియులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సంగీత పోటీల్లో పాల్గొని ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని కోరారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి డాక్టర్ హెచ్ ప్రణీత్ కుమార్ క ృతజ్ఞతలు తెలియజేశారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు చేసిన ములుగు పోలీస్




**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 15 ( పల్లె వెలుగు**

ములుగు మండలంలోని రామ్ నగర్ తండా శివారులో గుడుంబా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేయడం జరిగింది ఇట్టి దాడులలో 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది, అదేవిధంగా 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని గుడుంబా తయారు చేస్తూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులు

1) అజ్మీర దశరథ్ రాజు
2) లావుడియా వినోద్ కుమార్ భాస్కర్
3) లౌడియా భగవాన్ సింగ్ సంతోష్
4) అజ్మీర సునీల్ లాలు
5) పాల్తీయ తిరుపతి సమ్మయ్య రామ్ నగర్ తండాకు

చెందిన పై ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది, ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ఎవరైనా తయారుచేసి అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు గారు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు గారితో పాటు రెండవ లక్ష్మారెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పోలీసుల పైన ఫిర్యాదు చేయవచ్చు...

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 15 ( పల్లె వెలుగు**

విది నిర్వహణలో ఉన్న పోలీసులు అధికార దుర్వినీయోగానిక పాల్పడిన ,సామాన్యులను ఇబ్బందిపెట్టిన సందరతేలలో ....వారికి ఉచిత న్యాయం అందించే అందుకుప్రభుత్వం రాష్ట్ర, జిల్లా పోలీస్ కంప్లెయింట్ అథారిటీలను ఏర్పాటు చేసింది.పోలీసులు నిందితులను స్టేషన్‌కు తీసుకొచ్చి కొట్టినా, దాడి చేసినా, ఎఫ్ఐఆర్ నమోదు చేయకున్నా, కస్టడీలో నిందితులు మ ృతిచెందినా బాధితుల పక్షాన ఎవరైనా ఫిర్యాదు చేస్తే, సుమోటోగా వాటిని స్వీకరించి బాధితులకు ఉచితంగా న్యాయం అందించేందుకు ఈ అథారిటీలు క ృషి చేస్తాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర, జిల్లాలకు వేర్వేరుగా పోలీసు ఫిర్యాదు ప్రాధికార సంస్థలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోమవారం హోంశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తా జీవోఆర్‌టీ నెం.315ను జారీ చేశారు. రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీలో చైర్మన్‌గా ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శివ శంకర్ రావు, సభ్యులుగా పి. ప్రమోద్ కుమార్ (విశ్రాంత ఐపీఎస్), వర్రే వెంకటేశ్వర్లు న్యాయవాది, (సమాచార కమిషన్ మాజీ సభ్యుడు), సభ్యకార్యదర్శిగా అదనపు డీజీపీ (శాంతి భద్రతలు) ఉంటారు. హైదరాబాద్ రీజియన్ జిల్లా పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా విశ్రాంత జిల్లా జడ్జి కె.సుదర్శన్, సభ్యులుగా పి.రామ్మోహన్ (మాజీ జర్నలిస్ట్), రామనర్సింహారెడ్డి (విశ్రాంత ఏఎస్పీ), సభ్యకార్యదర్శిగా ఇన్‌స్పెక్టర్ జనరల్(మల్టీజోన్–2)ఉంటారు. వరంగల్ రీజియన్ జిల్లా పోలీస్‌కంప్లైంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా వై.అరవింద్ రెడ్డి (విశ్రాంత జిల్లా జడ్జి), సభ్యులుగా నారాయణ (విశ్రాంత ఐపీఎస్), సామల రాజేందర్, సభ్యకార్యదర్శిగా ఇన్‌స్పెక్టర్ జనరల్(మల్టీజోన్–1)ను ప్రభుత్వం నియమించింది.




## కొన్ని వందల కుటుంబాలను రోడ్డుపాలు చేసిన పేదింటి పెద్దకొడుకు రేవంత్ రెడ్డి

### – బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



**పల్లె వెలుగు జహీరాబాద్:** పేద ప్రజలకి సన్న బియ్యం పెడితే ఆకలి తీరదని పట్టేదంత అన్నం పెడితే ఆకలి తీరుతుంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి తెలుసుకోవాలని జ్యోతి పండాల్ ఎద్దేవ చేశారు. కరోనా కష్ట కాలంలో పేద ప్రజల ఆకలి తీర్చాలని మోడీ గారు తీసుకువచ్చిన పథకం మీద కాంగ్రెస్ పార్టీ వాళ్ళు పబ్బం గడుపుతున్నారు అని తెలుసుకోవాలని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. ఆడవారంటే సంస్కారం లేని కాంగ్రెస్ నాయకులు మరి ఆడవారు వండిన వంటలని ఎలా తినగలుగుతున్నారో నాకు అస్సలు అర్ధమవ్వడం లేదు మరియు చాలా చాలా శోచనీయంగా ఉంది అని జ్యోతి పండాల్ మళ్ళీ ఎద్దేవ చేశారు. పేద ప్రజల కళ్ళల్లో ఆనందం కాదు కొన్ని వందల కుటుంబాలని రోడ్డు పలు చేసి ప్రపంచలోనే ఇంతవరకు ఏ లీడర్ కూడా చేయని అతి నీచాతి నీచమైన పని చేసి ఆ దేవుడు కూడా మాఫి చేయలేని పాపాన్ని వడికట్టుకున్నారు మీ పేదింటి పెద్దకొడుకు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలుసుకోవాలి. గతంలో దొడ్డు బియ్యం తో ఏ ఏ దళారులకు మరియు ఏ ఏ రైసు మిల్లర్లకు ఎలాంటి లాభం వచ్చిందని కొంచం వివరంగా చెప్తే తెలుసుకోవాలని అనుకుంటున్నాను అని ఎందుకంటే నేను పదవతరగతి కూడా చదువుకోలేదు కావున మీరు చెప్తే తెలుసుకుంటాను అని ఎద్దేవా చేసారు. నిజంగా మీ రేవంత్ రెడ్డి పేదింటి పెద్దకొడుకైతే హైడ్ర పేరుతో కొన్ని వందల కుటుంబాలని మరియు వందలాది మహిళల బ్రతుకులని రొడ్డుపాలు చేసేవాడు కాదు మరియు %ఎజఖ% లో నివసిస్తున్న వందలాది జంతువులని కూడా భయ బ్రాంతులకి గురిచేసేవాడు కాదు అలాగే %ఎజఖ% మహిళా విద్యార్థుల పట్ల నీచంగా ప్రవర్తించకుండా ఉండే వారు అని కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. మీ పాలన గిట్ల ఉంది కాబట్టే మీ కాంగ్రెస్ పార్టీ దేశం లోనే తుమ్మితే ఊడిపోయే ముక్కులాగ తయారై ఒక్కొక రాష్ట్రం లో అధికారం ఊడి పోయి ఉనికి లేకుండా విస్మరిస్తుంది అని జ్యోతి పండాల్ ఎద్దేవ చేశారు.

# క్షమాపణ చెప్పటం మంచిదేనా? ఏ సమయంలో ఎప్పుడు చెప్పాలో తెలుసుకుందాం.

క్షమాపణ ఇద్దరు వ్యక్తుల మధ్య సంబంధాలను బలపరుస్తుంది. అపార్థాలు తొలగిస్తుంది. ప్రేమ, స్నేహం, కుటుంబ బంధాలు, వైవాహిక జీవితం ఇలా ఏదైనా కావచ్చు. ఇద్దరు వ్యక్తుల మధ్య అపార్థాలు ఏర్పడినప్పుడు ఇద్దరూ ఎడముఖం, పెడముఖం పెట్టుకుని ఉంటారు. కానీ ఇద్దరిలో ఎవరో ఒకరు కాస్త తగ్గి క్షమాపణ చెప్పడం వల్ల ఇద్దరి మధ్య బంధం మళ్లీ చిగురిస్తుంది. బంధం కోసం ఇలా తగ్గడంలో తప్పులేదని పెద్దలు, రిలేషన్షిప్ నిపుణులు కూడా చెబుతారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య గొడవ జరిగినప్పుడు వారిద్దరిలో ఎవరైతే తమ భాగస్వామిని ఎక్కువగా ప్రేమిస్తుంటారో వారు బంధం కోసం తమ తప్పు లేకపోయినా క్షమాపణ చెప్పేస్తుంటారు. ఇది కూడా బంధం బలపడుతుందని తిరిగి తమ ఇద్దరి జీవితాలు ఒక్కటిగా సాగుతాయనే ఆలోచనతో అలా చేస్తుంటారు. అయితే గొడవ జరిగిన ప్రతి సారి ఒక్కరే ఇలా తగ్గుతూ క్షమాపణ చెప్పడం జరిగితే అది ఖచ్చితంగా తప్పే... ఎందుకు? అలా క్షమాపణ చెబుతూ ఉండటం వల్ల జరిగే నష్టం ఏంటి? తెలుసుకుందాం. క్షమాపణ చెబితే నీ తల మీద కిరీటం ఏమైనా పడిపోతుందా... నీ ఆస్తులేమైనా కరిగిపోతాయా... ఇలాంటి మాటలు తరచుగా వింటూ ఉంటాం. క్షమాపణ చెప్పడం అనేది ముమ్మాటికి తప్పు కాదు. అది ఒక బంధాన్ని నిలబెట్టే ఆయుధం. అయితే ఎప్పుడూ ఒకరే క్షమాపణ చెబుతూ అది ఆ వ్యక్తి ఆత్మవిశ్వాసాన్ని, ఆ వ్యక్తి విలువను రోజురోజుకూ తగ్గించేస్తుందనే విషయాన్ని మాత్రం గుర్తుంచుకోవాలి. అసలు క్షమాపణ చెప్పడం తప్పు కాదని చెప్పినప్పుడు... క్షమాపణ చెప్పడం వల్ల కలిగే ముప్పు ఏమిటో తెలుసుకుంటే... క్షమాపణ చెప్పడం అన్నివేళలా సరైనది కాదు... అని తెలుస్తోంది. ఒక వ్యక్తి తప్పు చేసినప్పుడు... తన తప్పును ఆ వ్యక్తి గుర్తించినప్పుడు లేదా తన తప్పు గురించి ఇతరులు చెప్పినప్పుడు... అది నిజంగా తప్పే అని అనిపిస్తే క్షమాపణ చెప్పడంలో ఎలాంటి సంకోచం పెట్టుకోకూడదు. తను తప్పు చేశానని నిస్సంకోచంగా ఒప్పేసుకోవాలి. తప్పు చేశానని, బాధపెట్టానని చెప్పి క్షమించమని అడగడంలో ఎలాంటి తప్పు లేదు... కానీ తప్పు లేకపోయినా తప్పు చెబితే అది ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. విలువను తగ్గిస్తుంది. ముఖ్యంగా ఎదుటివారి ద ృష్టిలో మర్యాద అనేది లేకుండా పోతుంది.




అందుకే తప్పు ఉంటేనే క్షమాపణ చెప్పాలి. విజయాలు సాధించడం అంటే అది వ్యక్తి అభివ ృద్ధికి సూచన. ఎప్పుడైనా ఏదైనా విజయం సాధించినప్పుడు దాని సందరరేగా ఎవరికైనా క్షమాపణ చెప్పాల్సి వస్తే అది మంచిది కాదు... అలా సాధించిన విజయం గురించి ప్రస్తావించి ఇతరులకు క్షమాపణ చెబితే సాధించిన విజయానికి విలువ లేకుండా పోతుంది.ఏదైనా విషయం గురించి స్నేహితులు, సన్నిహితులు, సహోద్యోగులు, కుటుంబ సభ్యులు మొదలైన వారి ముందు ఆరోగ్యకరమైన చర్చ చేస్తున్నప్పుడు మధ్యలో ఎవరికీ క్షమాపణ చెప్పకూడదు. మాట్లాడే విషయంలో స్పష్టత, నిజం ఉన్నప్పుడు ఏ విషయాన్ని అయినా నిస్సంకోచంగా చెప్పవచ్చు. అలా కాకుండా మధ్యలో క్షమాపణ చెప్పడం, చర్చ నుండి తప్పుకోవడం చేస్తే చర్చలో బలహీన వ్యక్తులుగా పరిగణింపబడతారు. అభిప్రాయాలను పంచుకునే హక్కు అందరికీ ఉంటుంది . అలాగే ప్రతి ఒక్కరికీ సొంత అభిప్రాయాలు అనేవి ఉంటాయి. అవన్నీ కాకుండా ఇతరులతో సొంత అబిప్రాయాలు చెప్పినప్పుడు వాటి గురించి క్షమాపణ కోరడం కూడా మంచిది కాదు... అలాగే ఎదుటి వారు తమ అభిప్రాయాన్ని చెబుతున్నప్పుడు వారికి సున్నితంగా క్షమాపణ చెప్పి వారు చెప్పే విషయాన్ని వినకుండా తప్పించుకోవడం కూడా మంచిది కాదు. ఎవరైనా సహాయం కోసం అర్థిస్తున్నప్పుడు వారికి సారీ చెప్పి తప్పించుకోవడం చాలా తప్పు. అలాగే సహాయం అవసరమైనప్పుడు సారీ చెప్పి బంధాలు పునరుద్ధించుకోవడం కూడా తప్పే... తప్పును కప్పి పుచ్చుకుని ఆ తరువాత ఇలా చేయడం తప్పే... పదే పదే క్షమాపణ చెప్పడం కొందరికి అలవాటుగా ఉంటుంది. బలహీన మనస్కులు, బంధాల విషయంలో భయపడేవారు... ఎదుటివారి డ్యామినేషన్ ను భరించలేని వారు... బంధం తప్పనిసరిగా కోరుకునే వారు... ప్రేమ రాహిత్యంతో బాధపడేవారు తప్పు లేకపోయినా... జరిగింది చిన్న తప్పు అయినా, ఎదుటివారి తప్పు ఉన్నా తామే పదే పదే క్షమాపణ చెబుతుంటారు. ఇలాంటి వారిని జోకర్ లుగా భావిస్తారు తప్పు... వారి మనసును గుర్తించరు. అందుకే ఎవరికీ పదే పదే క్షమాపణ చెప్పకండి.

**పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (వాయిస్ ఆఫ్ రుద్రవరం)**

## ఉమ్మడి కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన డాక్టర్ రేపల్లె నాగరాజు



**పల్లె వెలుగు ఏప్రిల్ 15 డోన్** ఆంధ్రప్రదేశ్ అనిమల్ హస్బెండ్రి ఆఫీసర్స్ అసోసియేషన్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికైనందున డాక్టర్ రేపల్లె నాగరాజు ని డోన్ ప్రాంతీయ పశువైద్య శ్యాల తరపున సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు హుస్సేన్ బాషా, హరీష్, ఎపియన్జిఓఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.యస్.ఎ రఫి, నాగలక్ష్మిదేవి, నాయక్, ఆహోలు రామాంజనేయులు, నవ్య, లక్ష్మి, సంధ్య, రోజా, కళ్యాణి, జీవిత, వరలక్ష్మి, నాగార్జున,క ృష?, బాషా తదితరులు పాల్గొన్నారు.

# తంత్రపూజలో భైరవమూర్తి టాప్.



**మంత్రాలయం ఏప్రిల్15 పల్లె వెలుగు ప్రతినిధి)** హైదరాబాద్ దగ్గరలో దేవరకొండ గ్రామంలో ఉన్న ఒక ఆశ్రమం దగ్గరకి, రెండు కార్లు వచ్చి ఆగడంతో, లోపల పూజలో ఉన్న వ్యక్తి దగ్గరకు వెళ్లి, గురువుగారు పూజ కోసం అభిరామ్ గారు వచ్చారు. అని చెప్పాడు కాషాయం దుస్తుల్లో ఉన్న శిష్యుడు. అవునా హోమానికి ఏర్పాట్లు చేయండి. నేను వస్తున్నాను. అన్నాడు పూజలో ఉన్న వ్యక్తి. కాసేపటికి హోమం దగ్గరికి తెల్లటి గడ్డంతో, మెడలో రుద్రాక్షలతో గంభీరంగా వస్తున్న వ్యక్తిని చూసి, ఆయనే సార్! భైరవ మూర్తి గారు. తంత్ర పూజలో టాప్, ఆయనతో హోమం చేయించుకొని, విఐపిలు అంటు ఉండరు. ఈ దెబ్బతో మీరు అనుకున్న కాంట్రాక్టు ఓకే అయిపోతుంది. అన్నాడు అభిరామ్ పక్కన ఉన్న వ్యక్తి. ఓకే అని అక్కడికి వస్తున్న భైరవ మూర్తిని చూసి లెగిసి నమస్కారం చేసి, స్వామి మీ గురించి చాలా విన్నాను మీతో హోమం చేయించుకోవడం నాఅద ృష్టం అన్నాడు అభిరామ్ నవ్వుతూ ఆశీర్వదించి నీఅభీష్టం నెరవేరుతుంది. అంటూ హోమం చేయించి, దక్షిణ ఇస్తున్న అభిరామ్ వైపు చూసి మీపని పూర్తి అయిన తర్వాత వచ్చి కలవండి. అంటు పళ్లెంలో ఉన్న డబ్బులు వదిలేసి, పళ్ళు మాత్రం తీసుకున్నాడు భైరవమూర్తి. సరే గురువుగారు అని చెప్పి నమస్కరించి భార్యతో కలిసి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు అభిరామ్. శిష్యులతో కలిసి ఆశ్రమంలోకి వెళుతూ, ఫోన్ తీసి కాల్ చేసి, మినిస్టర్! హోమంపూర్తయింది. ఆకాంట్రాక్టు అభిరామ్ కి వచ్చేటట్లు చేయండి. మనకి ఎలక్షన్ సమయంలో ఉపయోగపడతాడు. అని చెప్పాడు భైరవమూర్తి. సరే స్వామి నేను చూసుకుంటాను. నాగురించి కూడా ఏదైనా హోమం చేయాలేమో చూడండి. అన్నాడు మినిస్టర్. నీకోసం పూజలు చేస్తూనే ఉన్నాను, నావల్ల పైకి వచ్చిన వాళ్ళు, చాలామంది నన్ను మర్చిపోయారు, నువ్వు కూడా అలాగే మర్చిపోతావా?" అని నవ్వుతూ అడిగాడు భైరవమూర్తి. మీరు నన్ను అందరిల అనుకోకండి. నేను ఎప్పుడూ మీ శిష్యుడనే అని నవ్వుతూ ఫోన్ పెట్టేసాడు మినిస్టర్. శిష్యులతో కలిసి భోజనం చేసి, ఉదయం ఒక పెద్ద హోమం ఉంది అందరూ సిద్ధంగా ఉండండి. అంటూ పడుకోవడానికి రూమ్ కి వెళ్లిన కాసేపటికి గజ్జలు సౌండ్ వినపడడంతో, ఉలిక్కిపడి లేచి ఎవరక్కడ అని గట్టిగా అరిచాడు భైరవ మూర్తి. అంతలో అక్కడకు వచ్చి గురువుగారు ఇక్కడ ఎవరూ లేరని చెప్పాడు శిష్యుడు. అవునా అంటూ చుట్టూ భయంగా చూస్తూ "నీకు గజ్జల సౌండ్ వినపడుతుందా? అన్నాడు భైరవమూర్తి. మళ్లీ శబ్ధం రావడంతో అవును గురువుగారు! గజ్జల సౌండ్ వినపడుతుంది. ఇక్కడ ఎవరో ఉన్నారు. అనిభయంగా అన్నాడు శిష్యుడు. అంతలో సన్నగా పొగరావడం చూసి, అది ఎక్కడి నుంచి వస్తుందో చూడు?అని కంగారుగా అన్నాడు భైరవమూర్తి. పొగవస్తున్న వైపుకు వెళ్లి భయంగా చూస్తూ గట్టిగా అరసి స్ప ృహ తప్పి పడిపోయాడు శిష్యుడు. ఉదయం అన్ని న్యూస్ చానల్స్ లో ఫ్లాష్ న్యూస్ చెపుతూ దేవరకొండ గ్రామంలో అర్ధరాత్రి ఆశ్రమంలో ఉన్న స్వామీజీ భైరవమూర్తిని ఎవరో హత్య చేశారు. శరీరం నుంచి తల వేరు చేసి ఉండడంతో, ఆశ్రమం చుట్టుపక్కల ఉన్న వారు భయాందోళనలకు గురి అవుతున్నారు. భైరవమూర్తి గారు తంత్ర పూజలు చేయడం వల్ల, ఏదో ఒక శక్తి ఆయనను చంపేసింది అని అందరూ మాట్లాడుతూ ఉన్నారు. పోలీస్ ఫోర్స్ రంగంలో దిగి అందరిని విచారిస్తున్నారు. ఇక్కడే ఉన్న డి.ఎస్.పి కమలేష్ గారిని అడిగి వివరాలు తెలుసుకుందాము. అంటూ డిఎస్పి దగ్గరికి వెళ్లి సార్ ఈహత్య ఎవరు చేసారో తెలుసుకున్నారా? స్వామీజీని అంత దారుణంగా చంపడానికి కారణం ఏమిటి? చంపిన వాళ్ళని అక్కడ ఉన్న శిష్యులు ఎవరైనా చూశారా? అని అడిగాడు రిపోర్ట్. కేసు విచారణలో ఉంది. క్లూస్ టీం కూడా వచ్చారు. కంప్లీట్ అయిన తర్వాత, అన్ని వివరాలు మీకు చెప్తాము. అప్పుడు వరకు కొంచెం వెయిట్ చేయండి. ఎటువంటి న్యూస్ స్ప్రెడ్ చేయకండి. ఇది క్షుద్ర శక్తులు, దెయ్యాలు చేసిన హత్య కాదు. ఎవరో మనుషులే చేశారు. త్వరలోనే పట్టుకుంటాము. అంటూ లోపలికి వెళ్ళిపోయాడు డిఎస్పి. ఆశ్రమంలో హత్య జరిగిన రూమ్ దగ్గరికి వస్తున్న డిఎస్పీని చూసి సెల్యూట్ చేసి జైహింద్ సార్! రాత్రి 12 ఆ టైంలో హత్య జరిగింది. స్వామిజి తో పాటు ఆయన శిష్యుడు కూడా ఈరూమ్ లో పడుకుంటాడు. ఆయన ప్రస్తుతం స్ప ృహలో లేడు. అన్నాడు ఎస్ఐ.క్లూస్ టీమ్ ని మొత్తం చెక్ చేయమనండి. శిష్యులందరినీ కూడా విచారించండి. సీసీ ఫుటేజ్ కంప్లీట్ గా హ్యాండ్ ఓవర్ చేసుకోండి." అన్నాడు కమలేష్. అంతలో రూమ్ లోపలి నుంచి వస్తూ సార్ స్వామీజీని చంపిన తర్వాత అతని రక్తంతోనే గోడ మీద సంహారం మొదలు అని రాసి ఉంది. ఆయన బాడీ మొత్తం కలర్ చేంజ్ అయింది. అంటే ఏదో డ్రగ్ లాంటిది ఇచ్చి, తల నరికేశారు. ఈరూమ్ లో ఎక్కడ వేలిముద్రలు దొరకలేదు. అని చెప్పాడు క్లూస్ టీం ఆఫీసర్. ఓకే అని రూమ్ లోపలికి వెళ్లి రక్తం మడుగులో ఉన్న బాడీని చూసి, గోడమీద సంహారం మొదలు అని రాసి ఉండడం చూస్తూ పక్కనే ఉన్న సీఐ వైపు తిరిగి డాగ్స్ వచ్చాయా అన్నాడు కమలేష్. అంతలో అక్కడికి వచ్చి సార్ డాగ్స్ వచ్చాయి. హాస్పిటల్లో వ్యక్తికి కూడా స్ప ృహ వచ్చిందంట. అన్నాడు ఎస్సై. కాసేపటికి డాగ్ స్క్వాడ్ రూమ్ లోకి వచ్చి, వాసన చూపించడంతో, రెండు కుక్కలు ఆ గదిలోనే తిరుగుతూ ఉండడంతో, ఆశ్చర్యంగా చూస్తూ, ఏంటయ్యా? ఇవి ఇక్కడ ఇక్కడే తిరుగుతున్నాయి. అంటే హంతకుడు ఇంకా ఇక్కడే ఉన్నాడా ఏంటి? అని చికాకుగా అడిగాడు కమలేష్. సార్ మాకు కూడా అర్థం కావడం లేదు. ఇప్పటివరకు డాగ్స్ ఇలా ప్రవర్తించలేదు. అని కంగారుగా చెప్పాడు ఆఫీసర్. సరే వాటిని ఇక్కడి నుంచి తీసుకువెళ్లండి. అంటు క్లూస్ టీమ్ వైపు చూసి, హంతకుడు ఖచ్చితంగా ఏదో ఒక క్లూ వదిలి వెళతాడు. జాగ్రత్తగా వెతకండి. అని ఎస్సైతో కలిసి హాస్పిటల్ కి వెళ్ళాడు కమలేష్. పేషంట్ రూంలోకి వెళుతున్న డిఎస్పీ దగ్గరికి వచ్చి సార్ అతను ఏదో చూసి భయపడ్డాడు. అది కాకుండా అతని మీద మత్తు ముందు ప్రయోగించారు. అందువల్ల అతను స్ప ృహ కోల్పోయాడు. అని చెప్పాడు డాక్టర్. ఓకే అంటూ అక్కడ ఉన్న శిష్యుడు దగ్గరకు వెళ్లి నువ్వు చంపిన వ్యక్తిని చూశావా? అసలు ఆ రాత్రి ఏం జరిగింది. అని అడిగాడు కమలేష్. సార్ రాత్రి రూమ్ లోకి వచ్చింది. మనిషి కాదు. అమ్మవారి శక్తి రూపం! గజ్జలు శబ్దం విని చూడడానికి వెళ్లాను. ఆశక్తిని చూసిన వెంటనే, స్ప ృహ తప్పి పడిపోయాను. గురువుగారు చేసిన పూజలో ఏదో లోపం జరిగింది. అందుకే అమ్మవారు ఆగ్రహించింది. అని టెన్షన్ గా చూస్తూ చెప్పాడు శిష్యుడు. ఆమాట విని రూమ్ లోనుంచి బయటకు వచ్చి ఎస్ఐ వైపు చూసి అతను కొంచెం ఫ్రీ అయిన తర్వాత, చూసిన రూపాన్ని స్కెచ్ వేయించండి. అని చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు కమలేష్.

వారం రోజులు తర్వాత ఎస్పి దగ్గరకు వెళ్లి, సెల్యూట్ చేసి ఫైల్ ఇస్తూ "సార్! భైరవమూర్తి గారి మర్డర్ కేసు పూర్తిగా ఎంక్వయిరీ చేసాము. ఆశ్రమంలో ఉన్న శిష్యులు ఎవరు ఆయనని చంపలేదు. బయట వ్యక్తులు ఎవరో వచ్చారు. వాళ్ళని చూసిన వ్యక్తి మాత్రం, అమ్మవారి రూపంలో ఉన్నారని చెబుతున్నాడు. అతనికి మత్తుమందు ఇవ్వడం వల్ల స్ప ృహ కోల్పోయాడు.

చంపిన స్థలంలో గోడ మీద సంహారం మొదలు అని భైరవమూర్తి రక్తంతోనే రాశారు. డాగ్స్ కూడా ఆ రూమ్ లోనే తిరుగుతూ ఉన్నాయి కానీ బయటికి వెళ్లలేదు. ఆరూములో మన క్లూస్ టీమ్ కి, అస్తిపంజరం లో ఉన్న పార్ట్ తప్పితే, అక్కడ వేలిముద్రలు ఏమీ దొరకలేదు. బాడీ పక్కన ఈ బారు వెంట్రుకలు రెండు ఉన్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com